తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శనివారం, | పేజీలు: 08

సంపుటి: 2 సంచిక: 282 | ఆగస్టు 17, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI

త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తా.....

- ఇండస్ట్రీ, సర్వీస్ రంగాల్లో విస్తరించే సత్తా గల నగరం...
- ఫోర్త్ సిటీ ఏర్పాటులో మీ విజన్ అద్భుతం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూ
- హైదరాబాద్ లో పెట్టుబడులకు సానుకూలత

ఢిల్లీ:

ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లతో పాటు అన్ని రంగాల్లో విస్తరించే సత్తా హైదరాబాద్ నగరానికి ఉందని అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. త్వరలోనే తన బృందంతో కలిసి హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తానని ఆయన తెలిపారు. ఫాక్స్ కాన్ ఛైర్మన్

బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ, భద్రత కల్పిస్తాం

ప్రధాని నరేంద్ర మోడీకి బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ ముఖ్య సలహాదారు ఫోన్‌లో హామీ న్యూ డిల్లీ ఆగష్టు 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీబంగ్లాదేశ్‌లో హిందువులకు, ఇతర మైనారిటీ వర్గాలకు రక్షణ, భద్రత కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోడీకి బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ ముఖ్య సలహాదారు ముహమ్మద్ యూనస్ శుక్రవారం ఫోన్‌లో హామీ ఇచ్చారు. షేఖ్ హసీనా ప్రభుత్వ పతనానంతరం యూనస్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయనకు, మోడీకి మధ్య జరిగిన తొలి ఫోన్ సంభాషణ ఇదే. ప్రజాస్వామిక, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీలక బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతు ఉంటుందని తాను పునరుద్ఘాటించినట్లు ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'జిఒబి ముఖ్య సలహాదారు ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ నుంచి ఒక టెలిఫోన్ కాల్ అందుకున్నాను.ప్రస్తుత పరిస్థితిపై అభిప్రాయాలు పంచుకున్నాం. ప్రజాస్వామిక, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీలక బంగ్లాదేశ్‌కు భారత మద్దతును పునరుద్ఘాటించాను. బంగ్లాదేశ్‌లో హిందువులు, అన్ని ఇతర మైనారిటీలకు రక్షణ, భద్రతకు ఆయన హామీ ఇచ్చారు' అని మోడీ తన పోస్ట్‌లో తెలిపారు. బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీల భద్రత గురించి ప్రధాని మోడీ గురువారం తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆందోళన వెలిబుచ్చారు.

'ఒక పొరుగు దేశంగా బంగ్లాదేశ్‌లో పరిణామాల పట్ల ఆందోళనను అర్థం చేసుకోగలను. అక్కడ పరిస్థితి త్వరలో సర్దుకుంటుందని ఆశిస్తున్నా' అని మోడీ తెలిపారు.

ఆకస్మిక తనిఖీ

- పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఆకస్మిక తనిఖీలు

08

హైదరాబాద్

హైదరాబాద్ లోని పలు ప్రాంతాలను పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా జర్నలిస్టు కాలనీలోని పాలపిట్ట సర్కిల్ పరిసర ప్రాంతాల్లో తిరిగి రహదారులపై ఉన్న ప్యాచ్ వర్క్ చేయకుండా వదిలేసిన గుంతలను పరిశీలించి స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పనులు చేపట్టినా.. ఎప్పటికప్పుడు రోడ్డు పునరుద్ధరణ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదే ప్రాంతంలోని వాటర్ లాగింగ్ పాయింట్ ను గుర్తించి సంపు నిర్మించడానికి అనువైన ప్రాంతాన్ని చూడాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. వర్షం కాలంలో అంటు వ్యాధులు ప్రబలించే అవకాశం ఉన్నందున.. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న గార్బేజీ వనరబుల్ పాయింట్లపై (తరచూ చెత్త వేసే ప్రాంతాలు) ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. జూబ్లీహిల్స్ రోడ్ నం.45, రోడ్ నం.70, గౌతంనగర్ బస్తీ, దీన్ దయాళ్ నగర్ బస్తీ, ఫిల్మ్ నగర్, పీఈటీ పార్క్ ప్రాంతాల్లో తరచూ చెత్త వేసే ప్రాంతాలు పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న %ూఖీూ%, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. పనితీరుపై వివరాలు ఆరా తీశారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరు తదితర వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలుంటే.. ఉన్నతాధికారులకు తెలియజేయాలని కార్మికులకు చెప్పారు.

పని వేళల్లో కార్మికులు తప్పనిసరిగా యూనిఫాం, హ్యాండ్ గ్లౌజ్ ధరించి.. రక్షణ చర్యలు పాటించాలన్నారు. అలాగే నగరంలో చెత్త ఎక్కువగా ఉత్పన్నమయ్యే ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అలాంటి ప్రాంతాల్లో రెండు షిఫ్టులో చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం.. పలు వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న నీటి నిల్వ సంపుల పనుల్ని పరిశీలించారు.

వర్షాకాలంలో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం వాటర్ లాగింగ్ పాయింట్లలో సంపుల నిర్మాణం చేపట్టాలని సంకల్పించింది. మొత్తం 140 వాటర్ లాగింగ్ పాయింట్లు ఉండగా.. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అనువైన స్థలంలో ఈ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగాఖైరతాబాద్ జోన్, జూబ్లీహిల్ సర్కిళ్లలో రూ. 20 కోట్లతో మొత్తం 11 ప్రాంతాల్లో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల సంపులు నిర్మిస్తారు.

వర్షం కురిసే సమయంలో ఈ సంపుల్లో నీటిని సేకరించి.. అనంతరం సమీపంలో ఉన్న నాలాల్లో పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రస్తుతం వీటి పనులు వేగంగా నడుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, ఈఈ విజయ్ కుమార్, జలమండలి జీఎం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలకు సరైన వస్తువులు సప్లై చేయండి

లేకపోతే తప్పిస్తాం

- సప్లయర్లను హెచ్చరించిన మంత్రి సీతక్క
- సప్లయర్లతో సచివాలయంలో సమావేశమైన మంత్రి సీతక్క

హైదరాబాద్ :

అంగన్వాడి కేంద్రాలకు నాణ్యత లేని వస్తువులు సరఫరా చేస్తే కాంట్రాక్టులను రద్దు చేస్తామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన గుడ్లు, వస్తువులు సరఫరా చేయండి.. లేకపోతే తప్పుకొండి.. లేనీ పక్షంలో తామే

ప్రజావాణిలో వచ్చే అర్జీల్లో రెవెన్యూ సమస్యలే ఎక్కువ

హైదరాబాద్, ఆగష్టు 16 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 319 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 61, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 27, విద్యుత్ శాఖ కు సంబంధించి 81, ఆరోగ్యశ్రీ కి సంబంధించి 21, ఇతర శాఖలకు సంబంధించి 79 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు.

ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఉపరాష్ట్రపతి కి ఘన స్వాగతం

హైదరాబాద్, ఆగస్టు 16 : రాష్ట్రంలో స్వల్పకాల పర్యటనకు గాను వచ్చిన ఉప రాష్ట్రపతి జగదీప్ దాన్కడ్ Dr . సుదేష్ దాన్కడ్ లకు శంషాబాద్ విమానాశ్రయం లో ఘన స్వాగతం లభించింది. ఉపరాష్ట్రపతి దంపతులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్ లు ఘన స్వాగతం పలికారు. అనంతరం, ఉపరాష్ట్రపతి కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లారు.

ఇస్రో మరో ఘనత

శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా నింగిలోకి ఎస్ఎస్ఎల్‌వి డి3

శ్రీహరికోట ఆగష్టు 16: వరుస విజయాలతో దూసుకుపోతున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శుక్రవారం మరొక ఘనత సాధించింది. శ్రీహరికోటలోని షార్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎస్ఎస్ఎల్‌వి డి3ని ఇస్రో విజయవంతంగా నింగిలోకి పంపింది. ఈ రాకెట్ ద్వారా భూ పరిశీలన ఉపగ్రహం (ఇఒఎన్-08)ని ఇస్రో నిర్ణీత కక్షలోకి ప్రవేశపెట్టింది. విపత్తుల సమయంలో ఈ ఉపగ్రహం కీలక సమాచారం పంపిస్తుంది. ప్రకృతి విపత్తులతో పాటు అగ్ని పర్వతాలను కూడా ఈ శాటిలైట్ పర్యవేక్షిస్తుంది. మొత్తం 17 నిమిషాల పాటు రాకెట్ ప్రయోగం సాగింది. ఈ ప్రయోగం అనంతరం ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, 'ఇఒఎస్-08తో ఈ మూడవ అభివృద్ధి ఫ్లైట్ ఎల్‌వి డి3 లక్ష్యాన్ని సాధించింది. ముందు నిర్ణయించిన ప్రకారమే నిర్దేశిత కక్షలో ఎన్ఎస్ఎల్‌విని రాకెట్ ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో ఎటువంటి మళ్లింపులూ లేవు' అని చెప్పారు. ఉపగ్రహం ప్రయోగ కొలమానాలు ప్రతిదీ పక్కాగా ఉందని సూచిస్తున్నాయని, భూ పరిశీలన ఉపగ్రహం, ప్యాసింజర్ ఉపగ్రహం ఎస్ఆర్-ఒ డెమోశాట్ నిర్దేశిత విన్యాసాల అనంతరం కక్షలోకి ప్రవేశపెట్టడమైందని ఆయన తెలియజేశారు. 'ఎల్‌వి డి3 ప్రాజెక్ట్ బృందానికి అభినందనలు. దీనితో ఈ మూడవ అభివృద్ధి ఫ్లైట్ ఎల్‌వి పూర్తి అయింది' అని సోమనాథ్ చెప్పారు. 'పరిశ్రమలకు ఎల్‌వి టెక్నాలజీల బదలీ ప్రక్రియలో ఉన్నా. అందువల్ల ఇది ఎల్‌వికి, ప్రయోగ నౌకకు శుభారంభం' అని ఆయన పేర్కొన్నారు. 'ఇది 100 శాతం జయప్రదం. ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్షలోకి ప్రవేశపెట్టడమైంది' అని సోమనాథ్ ఆ తరువాత విలేకరులతో చెప్పారు. ఇఒఎస్‌ను యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో అభివృద్ధి చేశారు. ఈ ఉపగ్రహంలో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ పేలోడ్ మిడ్ వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రారెడ్‌లో చిత్రాలు తీస్తుంది. ఈ శాటిలైట్ పంపించే సమాచారం విపత్తు నిర్వహణలో ఎంతో ఉపయోగపడుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు పని చేస్తుంది.

ఒలింపిక్స్ లో పతకాలు సాధించిన వారిని

సత్కరించారు .

న్యూ ఢిల్లీ ఆగష్టు 16 : పారిస్ ఒలింపిక్స్ తో భారత క్రీడారంగంలో మార్పులు వస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఒలింపిక్స్ క్రీడాకారులతో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమయ్యారు.

పతకాలు సాధించిన వారిని ప్రధాని మోడీ సత్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడారు. ఒలింపిక్స్ విజేతలకు దేశ ప్రజలంతా జేజేలు పలుకుతున్నారని, క్రీడారంగానికి బడ్జెట్ లో ఏటా నిధులు పెంచుతున్నామని, భారత్ లో 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఒలింపిక్స్ పతకాలు సాధించాలని ప్రధాని మోడీ తెలిపారు.

ఎవరి లోపం తో మెదక్ మెడికల్ కళాశాల కు అనుమతి నిరాకరణ.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: తెలంగాణ రాష్ట్రంలో 8 మెడికల్ కాలేజీలు నూతనంగా ఏర్పాటు చేయడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం శిలాఫలకాలు వేసి ఆగమేఘాల మీద శంకుస్థాపన చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో 8 జిల్లాల మెడికల్ కళాశాలలకు అనుమతులు కావాలని పంపారు.మొదటి ఫేస్ లో నాలుగు జిల్లాలకు అనుమతులు వచ్చాయి.రెండవ పేస్ లో మన మెదక్ జిల్లా తప్ప మూడు జిల్లాలకు మెడికల్ కళాశాలలి యొక్క అనుమతులు రావడం జరిగింది.అక్కడ తరగతులు కూడా ప్రారంభం కాబోతున్నాయి. మరి మెదక్ జిల్లాకు సంబంధించిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంలో ఎందుకు ఆలస్యం అవుతుంది. మెదక్ మీద చిన్న చూపు గత ప్రభుత్వానికి ,ఈ ప్రభుత్వానికి ఉన్నదని చెప్పక తప్పదు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ యొక్క బృందం మెదక్ జిల్లా సూపర్డెంట్ దగ్గరికి వెళ్లి మెదక్ మెడికల్ కాలేజీ ప్రారంభంలో ఎందుకు జాప్యం జరుగుతున్నదని అడగడం జరిగింది దానికి వారు స్పందిస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ రాష్ట్రం వారి నుండి అనుమతులు రావాలి అనే చెప్పారు ఇట్టి విషయాన్ని మేము స్థానిక ఎమ్మెల్యేను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగుతా ఉన్నాం రాజకీయాలను పక్కనపెట్టి మెదక్ మెడికల్ కళాశాల మంజూరు చేయడానికి పనులు చేయాలి. కనీసం మెదక్ మెడికల్ కళాశాల వచ్చినట్టయితే మెదక్ కాస్తో కూస్తో అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుంది అని చెప్పడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాకు లేని శాపం మెదక్ జిల్లాకు ఉన్నట్టు అనిపిస్తోంది. గత ప్రభుత్వంలో మెదక్ ఉమ్మడి జిల్లాకు చెందిన హరీష్ రావు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఆ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ రాలేదు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మెదక్ ఉమ్మడి జిల్లాకు సంబంధించినటువంటి దామోదరరాజనర్సింహఆరోగ్యశాఖ మంత్రి గా ఉన్నప్పటికీ మరి మెదక్ మోక్షం కలగడం లేదు.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఉండి కూడా మరి వైద్య కళాశాలకు చొరవ చూపకపోవడంలో అంతర్యమేంది, మెడికల్ కళాశాల ఏమి మౌలిక సదుపాయలు అవసరమో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు కి, వైద్య మంత్రికి తెలియక పోవడం శోచనీయం, అని చెప్పి భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా ప్రశ్నిస్తుంది ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే రెడ్డి పట్టణ అధ్యక్షుడు నయం ప్రసాద్ గడ్డం కాశీనాథ్ పాల్గొన్నారు.

రుణమాఫీ పై సీఎం మాటలు దిగజారుడుకు నిదర్శనం

తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 16, ఏకకాలంలో 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని దేవుళ్ళపై ప్రమాణం చేసిన సీఎం రేవంత్ రెడ్డి మూడు విడతలగా రుణమాఫీ చేసి తీరా సగానికి సగం రైతులకు కోత పెట్టడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు వారు మండల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కింద 31 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి,మిగతా డబ్బులకు కోతపెట్టారని దీంతో రుణమాఫీ కానీ రైతులు ఎంతో దిగులు చెందుతున్నారని, రుణమాఫీలో కొర్రీలు పెట్టడం కారణంగా లక్షలాది మంది రైతులకు రుణమాఫీ వర్తించ లేకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు.రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ చెప్పుతున్నదొకటి చేస్తున్నది మరోకటని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.నేటికీ కూడా రైతు భరోసా వేయకుండా ప్రభుత్వం 7500 కోట్లను రుణమాఫీకి మళ్లించి రైతులకు పెట్టుబడి సాయం డబ్బులు ఇవ్వకుండా తీరని అన్యాయం చేసిందన్నారు.రెండు లక్షల వరకు రుణమాఫీ అయిపోయింది అందరికీ చేశామని సీఎం గొప్పలు చెప్పుకోవడం పట్ల రైతులే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.అనేక కారణాలతో రుణమాఫీ వర్తించకుండా లక్షలాదిమంది రైతులకు అన్యాయం చేసిందని అందుకు తక్షణమే వారందరికీ రుణమాఫీ చేసి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.మూడు విడుదలగా రాష్ట్రంలోని రైతాంగానికి రుణమాఫీ చేశామని,చెప్పుకుంటున్న ప్రభుత్వం రుణమాఫీ కానీ రైతులకు ఏమి సమాధానం చెప్పబోతుందని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను తామే పూర్తి చేశామని గొప్పలు చెప్పుకోవడంలో తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు రైతాంగానికి కొత్తగా చేసిందేమి లేదన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు పై మాట్లాడే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు.బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిన తర్వాత హరీష్ రావు పై మాట్లాడాలి కానీ అనేక మంది రైతులకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.ఈ సమావేశంలో మాజీ ఆత్మ కమిటీ సభ్యులు సంతోష్ రెడ్డి,నాయకులు లక్ష్మారెడ్డి,మహేష్,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్ ఎంపిడీఓ రవీందర్ రెడ్డి ఎంపిఓ శ్రీనువాస్ లకు ఉత్తమ సేవా పురస్కారం : పలువురి ప్రశంశలు



తెలంగాణ కెరటం ఆగష్టు 16 దర్మపురి నియ్యోజక వర్గ ప్రథినిది 78 వా స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలో 15 ఆగష్టు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు ఉత్తమ అదికారులుగా జిల్లాలోని వెల్గటూర్ ఎండపల్లి మండలాలలో పనిచేస్తున్న ఎంపిడీఓ రవీందర్ రెడ్డి ఎంపిఓ జక్కుల శ్రీనువాస్ తోపాటు ఏఎస్ఐ శ్రీనువాస్ ఏఈఓ అయ్యోరి వినోద్ లకు ప్రశంశ పత్రం ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ జిల్లా కలేక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా ఉమ్మడి వెల్గటూర్ మండల వాసులు ఎంపిడీఓ రవీందర్ రెడ్డి ఎంపిఓ శ్రీనువాస్, ఏఎస్ఐ శ్రీనువాస్ గొడిశెలపేట్ క్లస్టర్ ఏఈఓ అయ్యోరి వినోద్ లను వెల్గటూర్ ఎండపల్లి మండలా వాసులు ప్రశంశిస్తూ కృతగ్నతలు తెలియజేశారు

సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వాజపేయి వర్ధంతి వేడుకలు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,01 : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వర్గీయ మాజీ ప్రధాని వాజపేయి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురభి నవీన్ కుమార్ మాట్లడుతూ సుపరిపాలన దురంధరుడు, అణువణువు దేశభక్తి, తనువంతా పేద ప్రజానురక్తి కలిగిన వాజపేయి దేశ ప్రజలందరికీ చిరస్మరణీయుడని కొనియాడారు. వాజపేయి జటిల సమస్యను సైతం యుక్తితో, ఓర్పుగా పరిష్కరించి, దేశ ప్రజల అభిమానం చూరగొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, బిజేవైయం పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్, బీజేపీ నాయకులు పీసరి నర్సయ్య, తిరుమల వాసు, సుధవేణి మహేష్, పోతుగంటి శ్రీనివాస్, సొరుపాక రమేష్, గిన్నెల అశోక్, కస్తూరి లక్ష్మీనారాయణ, బెక్కం అశోక్, గుంటుక నాగరాజు, వివిధ మోర్చాల అధ్యక్షులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామేశ్వరాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,16 : శ్రావణ మాస సందర్భంగా కోరుట్ల పట్టణంలోని భారతీయ సంఘం శ్రీ రామేశ్వరాలయంలో ఆలయ అర్చకులు పాలెపు శ్యామ్ సుందర్ శర్మ వైదిక నిర్వహణలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సలహాదారులు ఎంబెరీ రంజిత్ కుమార్, ఉషకోల హర్షవర్ధన్, ఏంబేరి ఆకాష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పట్టణ పరిధిలో హనుమాన్ టెంపుల్ లో భూమి పూజ చేశారు.

-ముఖ్య అతిథిగా హనుమాన్ దేవాలయం నిర్మాణం కోసం యుగంధర్ రావు హాజరయ్యారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16:రామయంపేట్ మున్సిపల్ పట్టణ పరిధిలో శుక్రవారం ఉదయం హనుమాన్ టెంపుల్ లో భూమి పూజ చేయడం జరిగింది. టెంపుల్ ను కట్టిస్తున్న రాములు నాయక్ దాతకు రామయంపేట్ తాండ ప్రజలు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన యుగెందర్ రావు రామాయంపేట తండా నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పేదలకు వరం

తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 16, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన మంగి కిషన్ కు 57,000 రూపాయలు చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,తాజా మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,మాజీ నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హరి పంతులు,బిసి సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మాజీ ఎంపిటిసి రాజేష్,సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి,కిష్ట గౌడ్,మ్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే నా ధ్యేయం.

-త్వరలోనే కరెంట్ స్తంభాలను వేయిస్తా

-మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ .మైనంపల్లి రోహిత్ రావు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: సమస్యల పరిష్కారమే నా ధ్యేయం అని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఎమ్మెల్యే శానాయిపల్లి గ్రామానికి చెందిన కొందరు వారి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని హామినిచ్చారు.

స్త్రీలను అగౌరపరిచిన కేటీఆర్ కు ప్రజలు గుణపాఠం చెప్తారు.

-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు.

తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16:స్త్రీలను అగౌరపరుస్తూ మాట్లాడిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్. మైనంపల్లి రోహిత్ రావు మండిపడ్డారు. శుక్రవారం పాపన్నపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఆకునూరు బైపాస్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 16: మండలంలోని ఆకునూరు గ్రామంలో బైపాస్ మట్టి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల ఎంపీఓ మహబూబ్ అలీ కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. ఆకునూరు బీజేఆర్ చౌరస్తా, ముదిరాజ్ కాలనీ నుంచి ఆకునూర్ ఊరి చివర వరకు పూర్వం నుండి ఉన్న బైపాస్ మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసమై అరగజం లోతు మురికి గుంతలుగా ఏర్పడి అస్తవ్యస్తంగా తయారైందని, ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీఓ మహబూబ్ అలీ పంచాయతీ కార్యదర్శి పులి బాలయ్య తో మాట్లాడి తాత్కాలికంగా మట్టి పోయించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. యుద్ధ ప్రాతిపదికన స్పందించిన ఎంపీఓ కు సీపీఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిద్ధిరాం భద్రయ్య, రాజు, మల్లేశం ఉన్నారు.

జిల్లా కౌన్సిల్ సభ్యునిగా రామగల్ల నరేష్

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 16: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన రామగాళ్ల నరేష్ 14వ తేదీ బుధవారం రోజున సిద్దిపేట జిల్లాలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఐ సిద్దిపేట జిల్లా విస్తృతస్థాయి నిర్మాణ కౌన్సిల్ లొ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రామగళ్ల నరేష్ ను ఎన్నిక చేసినట్టు సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ తెలియజేశారు. ఈ సందర్భంగా రామగల్ల నరేష్ మాట్లాడుతూ.. దాదాపు 15 సంవత్సరాల నుండి సిపిఐ పార్టీలో క్రియాశీలక సభ్యునిగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నా ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి , ధన్యవాదాలు తెలిపారు ఈ జిల్లా నిర్మాణ కౌన్సిల్లో నన్ను కౌన్సిల్ సభ్యులుగా తీసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి గారికి అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ గారికి సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ గారికి నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క నాయకునికి కృతజ్ఞతలు తెలియజేశారు చేర్యాల మద్దూరు కొమరవెల్లి దూల్మిట్ట మండలాలలో పార్టీ నిర్మాణం కోసం కృషిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికై కృషి చేస్తానని తెలియజేశారు నాపై నమ్మకం ఉంచినాకు పార్టీ కౌన్సిల్ సభ్యునిగా అవకాశం కల్పించిన అధినాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఆర్ యు పి పి టి ఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల డివిజన్ సమాచారం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 16):నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి డివిజన్ పండితుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా. జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ పండితుల పదోన్నతుల విషయంలో రాష్ట్ర శాఖ, కృషి ని వివరిస్తూ జిల్లా నాయకులు మాట్లాడారు పదోన్నతులు పొందిన ,ఇతర సీనియర్ ఉపాధ్యాయులు ఆర్ యు టి పి టి ఎస్ తో తమకున్న అనుబంధాన్ని వివరిస్తూ పదోన్నతులు సాధించి పెట్టిన రాష్ట్ర , జిల్లా నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్ లో సంఘం నిర్వహించే అన్ని కార్యక్రమాలకు కల్వకుర్తి డివిజన్ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పదోన్నతి పొందిన పండితులందరూ గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి తాలూకాలో పండితులను ఏకతాటిపైకి తీసుకు రావలసిన సమయం ఆసన్నమైనదని జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ ప్రస్తావించారు. అదేవిధంగా భవిష్యత్తులో పండితులకు ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి. కావున మనమంతా సంఘటితంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవలసి ఉంటుందని తెలిపారు తదనంతరం డివిజన్ కమిటీ, మండల కమిటీలను కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు.కల్వకుర్తి డివిజన్ కమిటీ అధ్యక్షులు సి.నారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి ఎండి రహీం కోశాధికారి కె. శీనయ్య గౌడ్అదేవిధంగా మండల కమిటీలను కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డివిజన్ వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు.కల్వకుర్తి మండలం,అధ్యక్షులు ఎండి మన్సూర్ హిందీ ప్రధాన కార్యదర్శి ఎం. ఆంజనేయులు తెలుగు వెల్దండ మండలంఅధ్యక్షులు :శ్రీమతి లలిత SA తెలుగు ప్రధాన కార్యదర్శి: Mచెన్న కేశవులు SA తెలుగు వంగూర్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య హిందీ ప్రధాన కార్యదర్శి కె. లక్ష్మయ్య తెలుగు,ఊర్కొండ మండలం అధ్యక్షులు కె.అప్పారావు SA తెలుగు ,ప్రధాన కార్యదర్శి వి. జగ్యానాయక్ హిందీ,చారకొండ మండలంఅధ్యక్షులు అల్లాజీ తెలుగు ప్రధాన కార్యదర్శి కె. రాఘవేందర్ హిందీ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు మల్లయ్య గారు భాస్కరాచారి , అదేవిదంగా సీనియర్ ఉపాధ్యాయులు రాంరెడ్డి గారు,బక్కయ్య, మగ్బూల్ బారిగారు,రహీం, నీనయ్య ,బాలరాజు,మంజూర్ పాండయ్య, తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి (ఆగస్టు 16)సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణం లోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో మాజీ జిల్లా ప్రణాళిక సంగ సభ్యులు నగేష్ శెట్కార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి.శాలువా కప్పి నగేష్ శెట్కార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

అనంతరం బిగ్ టీవీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరన్ని ప్రారంభించారు కార్యక్రమం లో జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ శెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మికాంత రావు, బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ , నిర్మల జగ్గా రెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

ప్రపంచబ్యాంక్ పడగనీడన తెలంగాణ.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: స్వాతంత్ర్య దినోత్సవం నాడు గోల్కొండ కోట మీద ముప్పన్నెల జెండా ఎగరవేసాక తన ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాము ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిని ఇటీవలే కలిసామని, త్వరలోనే ఆ సంస్థ నుండి అప్పులు తీసుకొస్తామని చాలా ఆనందంగా తెలిపారు. దేశమంతా వలస పాలన నుండి విముక్తి సంబరాలు జరుపుకుంటున్న రోజునే తెలంగాణ పరాధీన అవుతున్నదనే ప్రకటన రావడం ఎంతటి విరోధాభాస? సరిగ్గా 24 ఏళ్ల క్రితం, ఇదే ఆగస్టు నెలలో ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు కరెంటు చార్జీలు పెంచితే, దాన్ని తగ్గించాలని నిరసన వ్యక్తం చేస్తున్న సామాన్య ప్రజలపైకి పేలిన తూటాలు, కారిన రక్తాలు, పోయిన ప్రాణాలు అన్నీ నా కళ్ల ముందు సినిమా రీల్‌లా గిర్రున తిరిగాయి. ఆ చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి వచ్చీ రాగానే చేస్తున్న ప్రపంచబ్యాంక్ జపం, ఆ సంస్థ నుండి అప్పులు తేవడానికి సిద్ధం చేస్తున్న భారీ ప్రాజెక్టుల వెనుక ఉన్న కుట్రల గురించి తెలంగాణ సమాజం మేలుకోకపోతే జరిగే నష్టం అంతా ఇంతా కాదు. చంద్రబాబుతో ప్రపంచబ్యాంక్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేసిన ప్రయోగం వికటించి చివరికి ఆయన పదవే ఊడిపోయాక దాదాపు రెండు దశాబ్దాల ఈ ప్రాంతంలో పెద్దగా ఆ సంస్థ.

మైనర్ అమ్మాయిల జోలికి వెళ్ళినా ఎక్కడికైనా తీసుకెళ్లినా, సహకరించినా జైల్ కే : ఎస్ ఐ సిర్గాపూర్

తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి (ఆగస్టు 16) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఈ మధ్య యువత చిన్న పెద్ద తేడా లేకుండా మైనర్ అమ్మాయిల జోలికి వెళ్ళడం,మయ మాటలు చెప్పి వెంట పడటం తర్వాత తీసుకెళ్లడం చేస్తున్నారు,ఎవరైనా మైనర్ అమ్మాయి జోలికి వెళ్ళినా, ఎక్కడికన్నా తీసుకెళ్లినా, తీసుకెళ్లేందకు ఎవరైనా సహకరించినా పోకసో చట్టం 20 ఇయర్స్ జైల్ లో ఉండాలిసి వస్తది,యువత ఇలాంటి జోలికి వెళ్లి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని కోరుతున్నాం. తల్లి దండ్రులు మైనర్ పిల్లల పై ఒక కన్నేసి ఉంచాలి వాళ్లు ఏమి చేస్తున్నారు, ఫోన్స్ విషయం లో గానీ, ఛాటింగ్ విషయం లో గానీ అబ్జర్వ్ చేస్తూ ఉండాలి లేకుంటే చెడు వ్యసనాలకు బానిస అయి పక్క దారి పట్టి భవిష్యత్ నాశనం చేసుకుంటారు జాగ్రత్త గా ఉండాలి అని హెచ్చరిస్తున్నామ్.

రామాయంపేట మండల వ్యాప్తంగా దంచి కొడుతున్న వర్షం.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: మెదక్ జిల్లా రామాయంపేట లో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఉదయం నుండి ఎండ దంచి కొట్టగా.. సాయంత్రం వాతావరణం చల్లబడింది. మేఘావృక్షమైన వర్షసూచనతో కారు మబ్బులు ఏర్పడి ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగకుండా.. హెూల్డింగ్స్ కూలి పోతే వెంటనే తొలగించేలా అధికారులు సమయతమయ్యారు. చాలా రోజుల తర్వాత వర్షం వర్షం కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కేటీఆర్ మహిళల పట్ల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం.

-కేటీఆర్ మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలి.

-కాంగ్రెస్ పార్టీ డిమాండ్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,(ఆగస్టు 16): ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో మాజీ మంత్రి కేటీఆర్ మహిళల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ మహిళల పైన చేసిన అనుచిత వాఖ్యలను వెంటనే ఉపసమరించుకొని. మహిళ సమాజనికి క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయానంతో ప్రజలలో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక, మతిస్థిమితం కోల్పోయి, తెలంగాణ మహిళ సమాజ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారు. కేటీఆర్ గారు ఒక ప్రధానమైన ప్రతిపక్ష పార్టీలో ఉండి,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు, కార్యక్రమాలకు తనవంతుగా సలహాలు సూచనలు చేస్తూ తెలంగాణ ప్రాంత ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఉండాలి,కానీ తెలంగాణ సమాజం సిగ్గుపడేలా మాట్లాడం అనేది కేటీఆర్ యొక్క అనాలోచిత విధానానికి, అహంకారానికి నిదర్శనం పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణ ప్రాంత మొత్తం ఆడపడుచులతో పాటు, తన ఇంటి ఆడపడుచులను కూడా అవమానపరిచిన విధంగా మాట్లడడం చాలా బాధకరమని అని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ తన ఆలోచనా విధానాన్ని మార్చుకొని, తను చేసిన వాక్యాలను ఉపసమరించుకొని తెలంగాణ మహిళ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు అలా చెప్పాకపోతే, మహిళలందరం కలసి కేటీఆర్ నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కేటీఆర్ మీద తెలంగాణ మొత్తం పోలీస్ స్టేషన్లు లోను మరియు మహిళ కమిషన్ కు కూడా పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నపట్టణ పార్టీ అధ్యక్షురాలు విజయలక్ష్మి,మాజీ సర్పంచ్ మల్లయ్య, మాజీ సర్పంచ్ శ్రీశైలం నిరంజన్ చారి, ముక్తార్, మండల స్పోక్ పర్సన్ రమణ, రాజు నాయక్ , రాందాన్,శ్రీశైలం ,నాగరాజు బాలరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్,వినోద్ కుమార్, రవి, మండల ఎన్ ఎస్ యు ప్రెసిడెంట్ సాయి యాదవ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత.

-కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకోని చూసుకుంటా.

-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను,నాయకులను గుండెల్లో పెట్టుకోని చూసుకుంటామని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్.మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం పాపన్నపేట మండలంలోని ఎన్కెపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన హామినిచ్చారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు యాభై మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 16):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన మద్దెల బండ లింగమయ్య సన్నాపు రాములు కి శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వంశీకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు అనంత రాజు. మరియు పెద్దాపురం నరసింహారావు, ఉప్పునుంతల మండల ఎస్సి అధ్యక్షులు శ్రీను మర్రి పల్లి మాజీ ఎంపిటిసి మల్లయ్య, బాల లక్ష్మయ్య, వెల్టూరు రేనయ్య , మద్దెల బండ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి(ఆగస్టు 16): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రజా పాలన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గతంలో పెళ్లిళ్లు చేసుకున్న ఆడపడుచులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో ఆరు గ్యారెంటీలలో భాగమైన కల్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయల తో పాటు నగదు, తులం బంగారం ఇవ్వడం జరుగుతుందని, త్వరలో అమలు జరుగుతుందని అన్నారు.

అక్రమ నిర్మాణాలపై కమీషనర్ కన్నెర్ర

-ప్రభుత్వ స్థలం నోటరీ భూములు కొని పేద ప్రజలు మోసపోవద్దు.

-బదిలీపై వచ్చిన నూతన గిరిధావర్లతో కమీషనర్ ప్రత్యేక సమావేశం.

జవహర్ నగర్, ఆగస్టు 16 (తెలంగాణ కెరటం) జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ తాజ్ మోహన్ రెడ్డి నూతనంగా బదిలీ పై వచ్చిన రెవెన్యూ గిరిదవార్లు (రెవెన్యూ ఇన్స్పెక్టర్) రమేశ్ మరియు విజయేంద్ర సాయి తో కలిసి సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశములో మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములను రక్షించడమే లక్ష్యంగా రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకొని పని చేస్తామని తెలిపారు. అదే విధముగా భూ కబ్జాలకు పాల్పడే ఎంతటి వారైనా వ్యక్తుల వివరాలను సేకరించి వారిపై కఠిన పరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జవహర్ నగర్ మున్సిపల్ పరిదిలో వున్న పేద ప్రజలు ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కొనుగోలు చేసుకొని మోసపోవద్దని సూచించారు. కార్యక్రమములో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ జూనియర్ అసిస్టెంట్ పాండు, రికార్డ్ అసిస్టెంట్లు కాశీరామ్, రమేశ్ లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం యం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16: కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి శాసనసభ సభ్యులు చేతులమీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం యం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. బిబిపేట మండలంలో పలు గ్రామాలు బీబీ పేట 8 యాదారం 3 ఉప్పర్ పల్లి 3 కోనాపూర్ 3 తుజాల్పూర్ 2 మాందాపూర్ 2 జనగామ 1 మల్కాపూర్ 1 మొత్తం 23 చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ బిబిపేట మండల ఇన్చార్జి కుంట లక్ష్మారెడ్డి అన్న అలాగే జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామాల నుంచి వచ్చిన పదాధికారులు, కార్యకర్తలు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని, విజయవంతం చేయడం జరిగింది.

రెండు ఈవీఎం గోదాంలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16: కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెండు ఈవీఎం గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవీఎం గోదాం తాళాలను తీయించారు. గోదాంలో ఉన్న చెడిపోయిన ఈవీఎంలను పరిశీలించారు. ఈవిఎంలకు సంబంధించిన రిజిస్టర్లను చూశారు. ఈవీఎంలను ఈసీఎల్, బెంగళూరు, బెంక్, బిహెచ్ఎల్ కంపెనీలకు పంపుతామని ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు రఘునాథరావు, ప్రభాకర్, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, ప్రియదర్శిని, రాజకీయ పార్టీల ప్రతినిధులు నిరంజన్, కాసిం, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మను తగలబెట్టిన కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ కెరటం నర్సాపూర్ ఇంచార్జ్ ఆగస్టు 16 మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో ఉచిత బస్సుల సౌకర్యంపై తెలంగాణ మహిళమనుల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన నేపథ్యంలో బి ఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర మహిళామణులంధరికి మీడియా సాక్షిగా క్షమాపణలు కోరాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆర్టిసి బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్ లు, రికార్డింగ్ డాన్స్ లు చేసుకోవచ్చు అని కేటీఆర్ అత్యంత జుగుప్సకరంగా మాట్లాడారు. మీ తండ్రి గారు మీకు నేర్పిన గౌరవం, సంస్కారం ఇదేనా కేటీఆర్ ఆడవాళ్ళంటే మీకు గౌరవం లేదు. గత పది సంవత్సరాలు హైదరాబాద్లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నాము. అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నాం. శ్రమజీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదో పని చేసుకుంటే తప్పేంటి..? ప్రజలకు ఉపయోగపడే పథకాలు మీకు నచ్చవు. ఉచిత బస్సు ప్రయాణ ఆలోచన మీకు రాలేదు. పదేండ్లు మీరు చేయలేదు. మేము చేస్తే దాని మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, మేఘమాల, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, వెంకట్రామిరెడ్డి,నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషిద్,రస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్,నర్సాపూర్ మండలం మహిళా అధ్యక్షులురాలు వినోద, నర్సాపూర్ మండలం ఓబీసీసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివ ప్రసాద్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్, నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్మాత్, నాయకులు కార్యర్తలు తదితరులు పాల్గొన్నారు.

అణగారినవర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న.

-తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: స్వాతంత్ర్య సమరయోధుడు బలహీనవర్గాల నాయకుడు సర్దార్ గౌతులచ్చన్న 115వ జయంతి సందర్భంగా టీడీపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెదేపారాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లచ్చన్న తన జీవితాంతం పేదలు బడుగు బలహీనర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు,దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న గారని అన్నారు. జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు నడిపిన ఉద్యమకారుడిగా రాజకీయ నాయకుడిగా ఆయన సాగించిన ప్రయాణం ఆయన్ను మహనీయునిగానిలబెట్టిందన్నా. ఈ నేపథ్యంలో ఆ మహనీయుని స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కుటుంబరావు,గుత్తా చంటి ,టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా, కౌన్సిలర్లు తెనాలి పద్మ,పరిమి సలోమి,కోరాడ వెంకట లక్ష్మీ,నాయకులు, జంపాన శ్రీనివాసరావు,వీరంకి చింతయ్య, పైడియ్య,అప్పల నాయుడు,గణేష్,నరసింహారావు,రామనోళ్ళ శ్రీకాంత్,సలీం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు 51,000/-రూ విరాళం

(తెలంగాణ కెరటం) కొత్తూరు మండల ప్రతినిధి ఆగస్టు 16 కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన కీ"శే: మాసుల గండయ్య ముదిరాజ్, మాసుల జంగయ్య ముదిరాజ్,మాసుల రామయ్య ముదిరాజ్,మాసుల కిష్టయ్య ముదిరాజ్ వారి జ్ఞాపకార్థం గ్రామ దేవతల పునర్నిర్మాణానికి అక్షరాల 51,000 /-రూ గ్రామ పెద్దలకు మాసుల కుటుంబ సభ్యులు శుక్రవారం అందజేశారు. అనంతరం మాసుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గ్రామ దేవతల కరుణా కటాక్షాలు ఎల్లవేళ మున్సిపాలిటీ ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదానంద్ గౌడ్, గోవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాసుల లక్ష్మయ్య ముదిరాజ్, మాసుల వెంకటయ్య ముదిరాజ్, మాసుల రామకృష్ణ ముదిరాజ్, తాండ్ర శ్రీనివాస్ రెడ్డి, మాసుల సత్తయ్య ముదిరాజ్, కటికే రాజు, గణేష్ గౌడ్, మాసుల అంజయ్య ముదిరాజ్, వడ్ల విష్ణు చారి,మాసుల యాదయ్య ముదిరాజ్, యాదయ్య గౌడ్, మాసుల గోపాల్ ముదిరాజ్,మేకల రాఘవేందర్ యాదవ్, మాసుల కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వర్షం పడితే అక్కల బస్తి ఎన్నో రోజుల నుండి ప్రజలు పడరాని ఇబ్బందులు పడుతున్నారు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: వర్షం పడితే అక్కల బస్తీ ఎన్నో రోజుల నుండి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నది మన పూర్వికులు నిర్మించిన మొరిలను మూసి మళ్లచెరువును రియల్ ఎస్టేట్ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చేయాలనే అప్పటి పాలకులు దురాశతో మెదక్ చౌరస్తా నుండి వచ్చే నీళ్లను ఎస్సీ కాలనీ మీదుగా హనుమ చెరువులోకి మళ్లించి హనుమా చెరువు పంట పొలాలను ముంచిన ఘనత గత పాలకులదే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించిన డ్రైనేజీ ఎస్సీ కాలనీ నుండి సీతయ్య గుడి వరకు నిర్మించిన డ్రైన్ సరైన స్లోపులు పాటించకపోవడం తో అక్కల బస్తి వాసులకు వర్షం పడగానే తీవ్రమైన ఇబ్బంది కలుగుతుంది ఈ సమస్యకు పరిష్కారం అక్కలబస్తీ నీళ్లు డైరెక్ట్ గా మల్లెచెర్లోకి వెళ్ళే విధంగా మరియు బస్టాండ్ నుంచి వచ్చే వాటర్ ని అక్కలబస్తీ క్రాస్ డ్రైన్ వద్ద మళ్లచెరువులకి డైరెక్ట్ గా వదిలేస్తే ఈ సమస్యకు పరిష్కారం లభించవచ్చు దయచేసి అధికారులు సమస్యను తొందరగా పరిష్కరించి బస్తివాసులకు ఊరట కలిగించాలని పట్టణవాసిగా కోరుతా ఉన్నాను లేద హనుమ చర్లకే మోర్ నీళ్లు పోవాలి అని పట్టుబట్టి మీరు ఉన్నట్లయితే అక్కల బస్తి వద్ద నుండి ఎస్సీ కాలనీ వరకు ఉన్న మోరిని డిష్ మెట్ లింగ్ చేసి సరైన స్లోపులు మెయింటైన్ చేస్తూ మళ్ళీ కొత్తగా కట్టాలి దీనితో సమస్య పరిష్కారం అవుతుంది.

భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి.

-మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శం.

-బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ కొనియాడారు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: పరమపదించినటువంటి అటల్ బిహారీ వాజ్పేయి సేవలు మన దేశానికే కాకుండా ప్రపంచానికి కూడా అందించబడ్డాయి.వారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన మొదలుకొని చాలా రంగాలలో అనేకమైనటువంటి అభివృద్ధి జరిగినది. వారి స్ఫూర్తితో ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీమన దేశ అభివృద్ధికై నిర్విరామం పని చేస్తా ఉన్నారు. వాజ్పేయి వర్ధంతి సందర్భంగా మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ తో పాటు ప్రధాన కార్యదర్శి యమ్ యల్ యన్.రెడ్డి, పట్టణ అధ్యక్షుడు న్యాయం ప్రసాద్, ఓబీసీ మధ్య అధ్యక్షుడు, గడ్డం కాశీనాథ్, యువమోర్చా అధ్యక్షుడు సతీష్ పటేల్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగీత, సీనియర్ నాయకులు కలిగి నాగరాజు, రాము, శివ, సత్యనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళను నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట జిల్లా, కోస్గి టౌన్ లోని పంచాక్షరి ఫంక్షన్ హాల్ లో శనివారం రోజు తేది:17.08.2024 నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుంది లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతం ఐపీఎస్ లి ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. నారాయణపేట, కొడంగల్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలకు చెందిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సౌజన్యంతో పోలీసు శాఖ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలకు పైగా పాల్గొనడం జరుగుతుంది. కనీస వేతనం 12000/- నుంచి మొదలు ఉంటుందని, 10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుంది అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు బయోడేటా ఫామ్ తో పాటు స్టడి జిరాక్స్ సర్టిఫికెట్స్ తో 17.08.0224 ఉదయం 09:00 వరకు కోస్గిలోని పంచాక్షరి ఫంక్షన్ హాల్లో హాజరుకావాలని ఎస్పీ తెలిపారు.

మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సీక్త .పట్నాయక్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీఎస్పి టోటల్ సిరం బిల్లు రూబిన్ టెస్ట్ 1 నుండి 6 దాటితే జాండిస్ నిర్ధారించి ఫోటో థెరపీ జాండిస్హూ ఎన్ బి ఎస్ యు వార్డ్కీకు పంపాలన్నారు. ఖానాపూర్ గ్రామనికి చెందిన రేవతి కి నార్మల్ డిలివారి అయి పాప పుట్టడం తో జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.హూ ఇంకా డెంగ్యూ కేసులు రోజు కు ఎన్ని చేస్తున్నారని కలెక్టర్ అడగగా రోజుకు 20టెస్ట్ లు చేస్తునామనీ తెలిపారు.హూ మన దగ్గర ఇంకా 600వందల కిట్స్ ఉన్నాయన్నారు. రోజు వైరల్ ఫీవర్ వస్తున్నయనీ రోజు 300 ఒపి లు చూడడం జరుగుతుందన్నారు. ఫీవర్ కేసులు 60 నుంచి 80 కేసులు వస్తున్నాయన్నారు. కిట్స్ lenibsamayam లో tS EPAμs మహబూబ్ నగర్ కు పంపడం జరుగుతుందన్నారు.హూ ఇక్కడ ఏ ఏ టెస్ట్ లు చేస్తున్నారని, రోజు డెంగ్యూ కేసులు ఏమైనా నమోదు అయ్యాయా నమోదు అయిన వారి వివరాలు సేకరించలాన్నారు. కుక్క కాటుకు గురిఅయినవారి సంఖ్య ఎక్కువ ఉందని కలెక్టర్ ఆసుపత్రి వైద్యులు ద్రుష్టి కి తీసుకొచ్చారు..

తెలంగాణ మహిళ మణులకు కేటీఆర్ బెషరతుగా క్షమాపణ చెప్పాలి

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 16 : నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమదేవా రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్. తెలంగాణ రాష్ట్ర మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన ధర్నా, రాస్తారోకో, కార్యక్రమానికి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించి, కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత సీ.ఎం. రేవంత్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత నిచ్చి, అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు, ఉచితబస్సు ప్రయాణం, ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ పై500 రూపాయల సబ్సిడీ అందిస్తున్నారని, అంతేకాకుండా స్వయం సహాయక గ్రూపు మహిళలకు వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, పలు మార్కెట్ రంగాలలో సైతం మహిళలు అభివృద్ధిలో రాణించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. అనతి కాలంలోనే, రైతాంగాన్ని, మహిళలను అన్ని రంగాలలో రాణించి అభివృద్ధి పతంలో ముందుకు సాగేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుంటే, ఓర్వలేని కేటీఆర్ మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తూ బ్రేకు డ్యాన్సులు చేసుకుంటూ అవమాన కర రీతిలో మాట్లాడడం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను కే.టీ.ఆర్.అవమానపరిచారని, వెంటనే రాష్ట్ర మహిళా లోకానికి కేటీఆర్ బెషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ నేతలు, నాయకులు, ఇదేవిధంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కనుమరుగవుతుందన్నారు. మహిళల పట్ల అవమానకర రీతిలో వ్యాఖ్యానించిన కే.టీ.ఆర్. వెంటనే క్షమాపణ చెప్పాలని, లేనియెడల తెలంగాణ రాష్ట్ర మహిళలు బి ఆర్ ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల మండల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివనోళ్ల శివకుమార్, మాజీ ఎంపీటీసీ. ఆడెం గంగ ప్రసాద్, ముసుకు మోహన్, లింగారెడ్డి, సీనియర్ నాయకులు జీవన్, లింగారెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అశోక్ నగర్ కాలనీ వాసులతో మేయర్ అజయ్ యాదవ్.

-డ్రై డే - ఫ్రై డే తప్పనిసరిగా పాటించాలి.

-డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపుతాము-

మేడ్చల్ మల్కాజిగిరి/బోడుప్పల్, ఆగస్టు 16 (తెలంగాణ కెరటం) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రయత్నం చేస్తున్నామని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా కమీషనర్ రామలింగం తో కలిసి అశోక్ నగర్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలం వచ్చినప్పుడల్లా ప్రజలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని ఇక నుండి అ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అనంతరం ప్రతి శుక్రవారం నాడు డ్రై డే - ఫ్రై డే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ చిరంజీవి, శానిటరీ ఇన్స్పెక్టర్ బీఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే

-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధలి

-మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండిలి

-సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలిలి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది ఆగష్టు 1 నుండి 15 తారీకు వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు తెలిపారు ఈవెటీజర్స్ 13 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందనిలి 13 ఈ పెట్టి కేసులు హాట్స్పాట్ 32,షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 98 సార్లు సందర్శించడం జరిగిందనిలి షీ టీమ్స్ (16) వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగిందని తెలిపారులి సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుందనీలి సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారులి ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జూలై 1 నుండి భారత దేశ వ్యాప్తంగా నూతన చట్టాలు అమలు చేయడం జరుగుతుంది సంబంధిత బాధితులకు మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందనీ. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన లివెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు ఫోక్సో, లైంగిక వేధింపుల గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న భరోసా సెంటర్

మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలులి

లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు, వారికి భరోసా కేంద్రం, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుందిలి స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు (22) వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి (18) కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్.

-రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: శుక్రవారం మెదక్ జిల్లా తూప్రాన్ లో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని(సి హెచ్ సి) జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.క్యాజువాలిటి, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి వార్డు,లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డు లను పరిశీలించి వైద్య సేవలకు వచ్చిన పలువురితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వైరల్ జ్వరాలతో ఆసుపత్రికి వస్తున్న వ్యాధి గ్రస్థులు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు విధులలో అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు కాచి చల్లార్చి నీరు తాగడంతో పాటు వ్యక్తిగత శారీరక పరిశుభ్రతపై దృష్టి సారించాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించాలని చెప్పారు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 46 వ్యాధిగ్రస్తులను పరిశీలించగా డెంగ్యూ, మలేరియా జ్వరాలు ఏ ఒక్కరికి లేవని 10 టైఫాయిడ్ కేసులు మాత్రమే కలవని వివరించారు. మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి ప్రజారోగ్య రక్షణ పై పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ రోగుల వివరాలను సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ద్వారా వాట్సప్ ఏర్పాటు చేసి మండల అభివృద్ధి అధికారులకు సమాచారం అందించినట్లయితే గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీ ఆశ, ఏఎన్ఎం, సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిసరాల పరిశుభ్రత సంతృప్తికరంగా ఉన్నాయని తదుపరి లోటుపాట్లను సరిదిద్దుకోవడం గురించి మండల ప్రత్యేక అధికారుల ద్వారా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత నీరు నిల్వ ఉండు ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చూసి నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో శానిటేషన్ లో భాగంగా దోమల లార్వాలను నాశనం చేసేందుకు ఆయిల్ బాల్స్ వదలడంతోపాటు దోమల మందు పిచికారి చేసి తద్వారా వ్యాధులను నిర్మూలనకు చర్యలు తీసుకోవచ్చని చెప్పారు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉందని రోగులకు ఎటువంటి వ్యాధులు సోకిన సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసిన మందులను, అందించాలన్నారు.విష సర్పాల కాటుకు, కుక్క కాటుకు కావలసిన వాక్సిన్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో పట్టణ స్థాయి బ్యాంకర్ సమావేశం

-ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ప్రేరణలి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాలలో ఉన్నటువంటి మహిళలకు వివిధ వ్యాపారాల నిమిత్తం బ్యాంకులో రుణ సౌకర్యం కల్పించాలని ఇంచార్జ్ ప్రేరణ కమిషనర్ కోరారు. సిద్దిపేట పట్టణంలో 128 మంది మహిళలకు వ్యక్తిగతంగా 12 రకాల వ్యాపారాలు అనగా కూరగాయలు మరియు పండ్లు విక్రయాలు .బేకరీ,పాల ఉత్పత్తి మైక్ సెట్ మరియు సౌండ్ సెట్ బ్యూటీ మరియు వెల్నెస్ సెంటర్ .టెంట్ హౌస్ ,ఫ్యాన్సీ స్టోర్ .కిరాణం & జనరల్ స్టోర్ సారీ రోలింగ్ మరియు డ్రై క్లీనింగ్ ,ఫుడ్ ట్రక్స్ క్యాటరింగ్. కుట్టు మిషన్ మరియు గ్రూప్ వ్యాపారాల క్రింద పది రకాల వ్యాపారాలు నిర్వహించుకోవడానికి దరఖాస్తులు సిద్దిపేట మెప్మా విభాగంలో స్వీకరిస్తామని తెలిపారు. ఇట్టి దరఖాస్తులు బ్యాంక్ అధికారులతో పరిశీలించబడి అన్ని అర్హతలు ఉన్న మహిళలకు రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు.ఇట్టి సమావేశంలో హరి బాబు (డిస్ట్రిక్ట్ లీడ్ బ్యాంకు మేనేజర్) ,సాయికృష్ణ (టిఎంసి),రమ«&జ్యోతి(సి ఓ లు), ఆర్ పి లు మరియు సిద్దిపేట పట్టణంలోని 32 బ్యాంకుల మేనేజర్ లు, అధికారులు తదితరులు హాజరయ్యారు.

సిఎం క్యాంప్ కార్యాలయంకు పాదయాత్ర గా బయలుదేరిన పెందురు దర్మ

తెలంగాణ కెరటం, ఆగస్టు 16, మందమర్రి ఆదివాసీ నాయకుడు పెందుర్ ధర్మ మహా పాదయాత్ర చేపట్టారు. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తిర్యాని మండల కేంద్రం నుంచి సీఎం క్యాంపు కార్యాలయం వరకు మహా పాదయాత్ర కొనసాగించారు. సీఎం రేవంత్ రెడ్డి ని కలిసే అంత వరకు నిద్రపోను అని, సీఎం రేవంత్ రెడ్డి ని కలసి ఆదివాసీల సమస్యలు పలు అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరనున్నట్లు తెలిపారు వారి పాదయాత్రలో భాగంగా మందమర్రి మండల కేంద్రం లో వారికి స్వాగతం పలుకుతూ మంచిర్యాల్ జిల్లా ఆదివాసీ నాయకపోడ్ సేవాసంగం అధ్యక్షులు పెద్ది భార్గవ్, నాయకులు లొడం రాజ్ కుమార్, మెషినేని అరుణ్, పల్లె పృథ్వి రాజ్ మద్దతు తెలిపారు.

నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డ.

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 17 యాలాల్ మండలంలోని జక్కేపల్లి గ్రామ వాస్తవ్యులు విష్ణువర్ధన్ రెడ్డి,మరియు బషీరాబాద్ మండలం నీళ్ళపల్లి గ్రామ వాస్తవ్యులు సుధాకర్ రెడ్డి,నూతన గృహ ప్రవేశ వాస్తు పూజ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వివిధ నాయకులు పాల్గొన్నారు...

ఓంశాంతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ...

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16:ఓంశాంతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కామారెడ్డి శాఖ వారు శ్రావణమాసం సందర్భంగా అమరనాథ శివలింగ దివ్యదర్శనాన్ని రోటరీ క్లబ్ విద్యానగర్ కామారెడ్డిలో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు ఈ రోజు శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున ఉదయం అమర్నాథ శివలింగ పూజ ప్రారంభోత్సవం చేయడం జరిగింది మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి సతీసమేతంగా దంపతులే వచ్చి అమరనాధుని యొక్క దివ్య దర్శనం చేసుకోవడం జరిగింది వీరితోపాటు కౌన్సిలర్స్ పాత శివ కృష్ణమూర్తి,చాట్ల వంశీ, వనిత రామ్మోహన్,పంపరి లతా శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ సుధాకర్ పాల్గొని అమరనాధుని యొక్క కృపకు పాత్రులు అయ్యారు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చాలా చాలా చేసి అనేకులకు మంచి మంచి విషయాలను తెలియచేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ కోరారు. మేము వెళ్లలేని అమరనాధుడి యొక్క దర్శనాన్ని ఇక్కడ చేయించినందుకు చాలా చాలా ధన్యవాదాలు అని తెలియజేశారు మరి ఈ కార్యక్రమంలో, అనిల్ సార్, బ్రహ్మకుమారీలు, తదితరులు పాల్గొన్నారు....

తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శ్రీ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 17 పరిగి లొ ఈరోజు శ్రీ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి, మరియు బిజెపి రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది...

మోర్తాడ్ మండల ప్రజా ప్రతినిధులు ప్రజల సహకారంతో ఉత్తమ అవార్డు లభించడం పట్ల మరింత బాధ్యత పెంచింది

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 16: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల తహసిల్దారుగా విధులు నిర్వహించడం, మోర్తాడ్ మండల ప్రజల, ప్రజా ప్రతినిధుల, నాయకుల, తోటి రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలతో గురువారం రోజున జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన 78,వ,,స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పూరస్కరించుకొని బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, ప్రస్తుత రాష్ట్ర మినరల్ వాటర్ చైర్మన్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ హనుమంతు, జిల్లా సి.పి. కల్మేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగిందని మోర్తాడ్ తహసిల్దార్ ఎన్. సత్యనారాయణ తెలిపారు. ఈ ఉత్తమ అవార్డు లభించడం పట్ల మరింత బాధ్యతలు పెంచిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రతి ఒక్కరికి అందించేలా మరింత కృషి చేస్తానని తహసిల్దార్ ఎన్. సత్యనారాయణ అన్నారు. ఈ అవార్డు లభించడం మోర్తాడ్ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, తోటి కార్యాలయంలోని అధికారులు, సిబ్బందికి దక్కుతుందన్నారు. ఇదేవిధంగా అందరూ సహకరిస్తే మరింత మండల ప్రజలకు సేవ చేస్తూ తన వంతు కృషి చేస్తానని మోర్తాడ్ మండల తహసిల్దార్ ఎన్. సత్యనారాయణ స్పష్టం చేశారు. ఉత్తమ అవార్డు లభించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కేటీఆర్ తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలి

దుబ్బాక:ఆగస్టు16,(తెలంగాణ కెరటం) మహిళలను అవమానించే విధంగా మాజీమంత్రి కేటీఆర్ మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో మహిళలను గౌరవించిన దాఖలాలు లేవన్నారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో కేటీఆర్ అహంకార పూరిత మాటలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత పథకాలను ప్రవేశపెడితే కేటీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతోమంది మహిళలకు లబ్ధిచేకురుతుందని తెలిపారు. మహిళలు బస్సుల్లో బ్రేక్ డాన్సులు చేయండి అంటూ వ్యంగ్యంగా కేటీఆర్ మాట్లాడడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. వెంటనే కేటీఆర్ తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ తిరిగినా అడ్డుకొని బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుబ్బాక లో బిఆర్ఎస్ కు భారీ"ఎదురుదెబ్బ

-కాంగ్రెస్ పార్టీలో చేరిన 30 మంది కమ్మర్ పల్లి గ్రామస్తులు

-కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

-దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక:ఆగస్టు16,(తెలంగాణ కెరటం)సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం కమ్మరపల్లి గ్రామంలో 30 మంది గ్రామస్తులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, ఉపాధ్యక్షుడు కడుదూరి నరేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మిద్దె ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీలు అనంతుల రాజు చర్లపల్లి బాల్రెడ్డి, మెట్ల సంజీవ్, పోతారం గ్రామ తాజా మాజీ సర్పంచులు గడీల జనార్దన్ రెడ్డి సంధిరి బాలకిషన్, సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి, టెలికాం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మామిడిపల్లి కనకరాజు మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 17 దోమ మండల్ గుండాల గ్రామం వాస్తవుల కొత్త కాపు సువర్ణ హాయిల్ రెడ్డి కుమారుని శివకుమార్ కూతురి బర్త్డే లో పాల్గొన్న పట్లేళ్ల ప్రభాకర్ రెడ్డి పి, చంద్రశేఖర్ రెడ్డి, పి రవీందర్ రెడ్డి హోటల్ బాలప్ప సర్వేశ్వర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ అంబోజి కురువ బీరప్ప జైపాల్ రెడ్డి రాకేష్ కుమార్ మున్నూరుతిరుపతయ్య

ఇట్లు మీ
వికారాబాద్ జిల్లా
తెలంగాణ కెరటం జర్నలిస్ట్ బోయిని చెన్నయ్య

బాల్కొండ మండల ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేస్తా

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 16 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల నూతన ఎస్సైగా బి. నరేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాల్కొండ మండల నూతన ఎస్సై బి. నరేష్ మాట్లాడారు. శాంతిభద్రతల విషయంలో, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, నాయకుల, సహకారం తో కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల ప్రతి సమస్యను పరిశీలించి, న్యాయం చేస్తామని నూతన ఎస్సై బి. నరేష్ అన్నారు. మండల ప్రజలు, నాయకులు ప్రతి ఒక్కరు తమ విధులకు సహకరించాలని బాల్కొండ మండల నూతన ఎస్సై బి. నరేష్ కోరారు.

బైపాస్ రోడ్డు ను మరమ్మత్తు చేయాలు చేపట్టాలి

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 16: మండలంలోని ఆకునూర్ గ్రామ బైపాస్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని కోరుతూ శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎంపిఓ మహబూబ్ అలికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ ఆకునూర్ బైపాస్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా తయారైయిందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరగా ఆయన గ్రామ కార్యదర్శికి ఫోన్ చేసి రోడ్డు పై మట్టి పోసి మరమ్మత్తు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్తను తొలగించి మరమ్మత్తులు చేపట్టాలి

-మున్సిపల్ అధికారులకు 02,వ వార్డు ప్రజల విజ్ఞప్తి

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,16 : కోరుట్ల పట్టణంలోని 02,వ వార్డులోని హాజీపూరా గ్రీన్ వుడ్ స్కూల్ ముందర పేరుకుపోయిన చెత్తను తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. వర్షం నీటితో బురదమయమైన రోడ్డుపై మున్సిపల్ సిబ్బంది మొరం వేయకుండా హాస్పిటల్స్ లో రోగులకు ఉపయోగించిన ఇంజెక్షన్స్, మందు బాటిల్స్, రక్తపు సిరేంజీలు, వాడి పారేసిన బ్లేడ్లతో కూడిన చెత్తను తీసుకు వచ్చి ఇండ్ల ముందర రోడ్డుపై పడవేశారని తెలిపారు. దీని వల్ల అపరిశుభ్రతతో చిన్న పిల్లలు రోగాల పాలవుతున్నారని, అధికారులు ఇప్పటికైనా స్పందించి చెత్తను తొలగించి, మొరంతో రోడ్లు మరమ్మత్తులు చెయ్యాలని కోరారు.

అల్వాల్ సర్కిల్లో అక్రమ కట్టడాలకు అంతే లేదా?, బహుళ అంతస్తు నిర్మాణాలపై చర్యలేవి ?

-అల్వాల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నట్టా? లేనట్టా?

-కుర్చీలకే పరిమితమైన బీసీలు?! ఏసీపీలు?!

అల్వాల్ సర్కిల్, ఆగస్టు 16 (తెలంగాణ కెరటం) వేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ సర్కిల్ ఇందిరానగర్, కనాజిగూడ, సూర్య నగర్ పలు కాలనీలలో బహుళ అంతస్తు కట్టడాలు, అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి.. పరిమిషన్లకు మించి అక్రమ నిర్మాణాలు, అక్రమ సెల్లార్లు, బారి షెడ్ల నిర్మాణాలు విచ్చలవిడిగా చేపడుతున్నారు. ఇదే అదునుగా చూసుకొని అధికారులు ఫ్లోర్ కు ఒక రేటులాగా మాట్లాడుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల చేతు వాటంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కట్టడాలపై పలుమార్లు మున్సిపల్, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి, క్రింది స్థాయి అధికారులకు అనేక మార్లు ఫిర్యాదు చేసిన కూడా.. తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతుల దులుపు కుంటున్నారని వార్తలు వెలువెత్తుతున్నాయి. అనేక పత్రికలలో వరుస కథనాలు వచ్చినా కూడా అధికారులు, మున్సిపల్ కమిషనర్ స్పందించక పోవడంపై ఆంతర్యం ఏమిటని? కాలనీవాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్థాయిని బట్టి అధికారులు ముడుపులు అందాయని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి?. ఈ విధంగా అధికారులు ముడుపులు తీసుకుంటూ? అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం హైడ్రా చట్టం, అక్రమ కట్టడాలపై, పర్మిషన్లు లేని బహుళ అంతస్తు నిర్మాణాలపై కఠినమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించినప్పటికీ, అక్రమ నిర్మాణదారులు ఏదెచ్చగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇలాంటి అక్రమార్కులపై ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది నోటీసులకే పరిమితం కాకుండా అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకుంటూ స్థానికులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నారు.

చేర్యాల లో కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 16: మహిళల బస్ ప్రయాణం విషయంలో వారిని కించ పరుస్తూ వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మను స్థానిక పాత బస్టాండ్ వద్ద దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి, ప్రధాన కార్యదర్శి తోళ్ల రాజేశ్వరి, మండల అధ్యక్షురాలు రేకులపల్లి రాజేశ్వరి, పట్టణ అధ్యక్షురాలు వంగ జయలక్ష్మి,కౌన్సిలర్లు ముస్త్యాల తార యాదగిరి, తుమ్మలపల్లి లీలా సంజీవులు, ఆడెపు నరేష్, నాయకులు మంచాల చిరంజీవులు, ఆడెపు చంద్రయ్య, పుర్మా ఆగంరెడ్డి, దాసరి శ్రీకాంత్,కొమ్ము నర్సింగరావు, సనాది భాస్కర్, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడ్కా లింగం, పచ్చిమడ్ల వెంకటయ్య, కాశెట్టి ఉపేందర్, అంబాల రాములు, నాగరాజు,బుడిగే రమేష్, బుడిగే వెంకటేష్, ఖాజా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 16: కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు కోరారు. గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లమ్మ దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయం వద్ద మండల, పట్టణ కమిటిల ఆధ్వర్యంలో రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం చేపట్టిన అమరులైన గీత కార్మికుల యాదిలో భాగంగా సమావేశం అంబటి గోపాల్, అంబాల బుచ్చి రాములు ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కల్లు గీత కార్మిక సంఘంలో పనిచేసి అమరులైన వారి బాటలో నడవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో అయిదు వేల కల్లు గీత కార్మిక కుటుంబాలు ఉన్నాయని వారి సమస్యల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని పోరాటాలు చేయాలని అన్నారు. కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని వృత్తిలో ఆధునీకరణ చేపట్టడం లేదని, నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం వల్ల వృత్తికి దూరం అవుతున్నారని అన్నారు. సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ మాట్లాడుతూ బైక్ లు ఇవ్వాలని, సేఫ్టీ మోకులు ఇస్తూ వారి సంక్షేమానికి 5వేల కోట్ల నిధిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం అమరులైన వారికి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అనగోని నరసింహులు, పోతుగంటి లింగం, రణం వెంకటేశం, అంబాల రాములు, మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య, బుడిగ శ్రీనివాస్, రావుల ఉమేష్,పోతుగంటి రమేష్,ఆకుల వెంకటేష్, తాళ్లపల్లి నరసింహులు, రమేష్, సురేష్,కిష్టయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు

-వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు విలాసాగరం అంజయ్య

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 16 ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రైతాంగానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని ఆరోజు ఎన్నికల్లో వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అదే పద్ధతి ప్రకారం ఆగస్టు 15న 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగింది. దీని మూలంగా రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని వ్యవసాయ కార్మిక సంఘం చిగురుమామిడి మండల అధ్యక్షులు విలాసాగరం అంజయ్య తన సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ రుణమాఫీ మూలంగా ఎంతో మంది రైతులు లబ్ధి పొందారని దాని మూలంగా వాళ్ళ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగయ్యే అవకాశం ఉందని ఆనాటి ప్రభుత్వాలు వ్యవసాయం దండుగ అనే పరిస్థితి నుండి వ్యవసాయం పండుగ అనే రోజులు వచ్చినట్లు ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు కున్నందుకు వారికి వ్యవసాయ కార్మిక సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే కొంతమంది రైతులకు వారి అకౌంట్లో రుణమాఫీ డబ్బులు జమ కాలేదు వారి ఖాతాలను పరిశీలించి త్వరలో వారి అకౌంట్లో కూడా రుణమాఫీ డబ్బులు జమ చేయగలరని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

నేషనల్ లెవెల్ లో గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించిన నల్లమల్ల విద్యార్థి కార్తీక్.

-అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 16): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ వి.ఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ కారటే స్టూడెంట్ నేషనల్ లెవల్ లో గ్రాండ్ ఛాంపియన్షిప్ కప్ సాధించిన నల్లమల్ల విద్యార్థి వి. కార్తీక్ నేషనల్ లెవెలో కప్ సందించిన కార్తీక్ ను శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అభినందించి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ. ఆత్మరక్షణ శిక్షణ అనేది అందరికి అవసరం అని ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణ శిక్షణ తీసుకోవాలని తెలియజేశారు. రాబోయే రోజుల్లో అచ్చంపేట పట్టణంలో ఒక ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు శిక్షణ తీసుకునే విధంగా కృషిచేస్తానని తెలియజేశారు. అతి చిన్న వయసులో నేషనల్ ఛాంపియన్ కప్ విన్నర్ గా సాధించినందుకు కార్తీక్ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ రాజు నాయక్,శ్రీధర్ మాస్టర్, అస్లాం మాస్టర్,నాయకులు కాషన్న యాదవ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత, ఎలక్ట్రిక్ వాహనాలు, ట్రాక్టర్ భద్రతలో మగని రాజు కొత్త ఆవిష్కరణలు.

-ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్‌లో మగని రాజు ఆవిష్కరణలకు జిల్లా స్థాయి గుర్తింపు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 16):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునూతల మండలంలోని కంసనిపల్లి గ్రామానికి చెందిన మగని రాజు, సైదులు కుమారుడు, తన రెండు వినూత్న ప్రాజెక్టులకు ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్‌లో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. రాజు, ఒక మెకానికల్ ఇంజనీరింగ్ నిపుణుడుగా, గత 7 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టులపై మౌనంగా పనిచేశాడు. మోటార్ సైకిల్ యాక్సిడెంట్ డిటెక్షన్ సిస్టమ్.రాజు రూపొందించిన "ఆటోమాటిక్ మోటార్ సైకిల్ యాక్సిడెంట్ డిటెక్షన్ సిస్టమ్" ఒక ప్రాణ రక్షణ పరికరం. మోటార్ సైకిల్ ప్రమాదం జరిగినప్పుడు, ఈ సిస్టమ్ బైక్ లైట్లు మరియు అలారం స్వయంచాలకంగా ఆన్ చేసి, సమీపంలోని వ్యక్తులను అప్రమత్తం చేస్తుంది. అదనంగా, రైడర్ యొక్క అత్యవసర సంబంధానికి కాల్ చేసి, లైవ్ లొకేషన్ పంచుతుంది. ఈ వ్యవస్థ రోడ్డు ప్రమాదాల సమయంలో సమయానికి వైద్య సహాయాన్ని అందించడం ద్వారా ప్రాణాలు కాపాడుతుంది. ఈ సిస్టమ్ మహిళా రైడర్లకు కూడా ముఖ్యమైన భద్రతను అందిస్తుంది, ఇది వారిని సాంకేతికంగా సురక్షితంగా ఉంచే మార్గాలను రూపొందించడం ద్వారా వారికి కావలసిన సమయానికి సహాయం అందిస్తుందని. "ఎలక్ట్రిక్ బైక్ అభివృద్ధి" రాజు అభివృద్ధి చేసిన ఎలక్ట్రిక్ బైక్, ఇంధన సామర్థ్యాన్ని మరియు పర్యావరణ సుస్థిరతను దృష్టిలో ఉంచి రూపొందించబడింది. ఈ బైక్, సామాన్య ప్రజలకు ఎలక్ట్రిక్ రవాణాను మరింత అందుబాటులోకి తెచ్చిందని. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించి, పర్యావరణ సమస్యలను ఎదుర్కొనడంలో సహాయపడుతుంది. రాజు, ఒక మెకానికల్ ఇంజనీరింగ్ నిపుణుడిగా, ఈ ఎలక్ట్రిక్ బైక్ డిజైన్‌లో ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి, ఒక ఉత్పాదకమైన మరియు సమర్థవంతమైన వాహనాన్ని రూపొందించడం జరిగిందన్నారు. "ట్రాక్టర్ యాంటీ రోల్ సిస్టమ్. ఇతర ప్రాజెక్టులతో పాటు, రాజు ప్రస్తుతం ట్రాక్టర్ యాంటీ రోల్ సిస్టమ్ ప్రాజెక్టుపై పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ట్రాక్టర్ రోల్ఓవర్ ప్రమాదాల వల్ల 2,500 మందికి పైగా రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని గణాంకాల ప్రకారం, ఈ వ్యవస్థ అలాంటి ప్రమాదాలను నివారించడంలో కీలక పాత్ర పోషించగలదని. ఈ సిస్టమ్ డ్రైవర్ భద్రత కోసం అనేక ఆధునిక ఫీచర్లను కలిగి ఉంది, మరియు రాజు యొక్క మెకానికల్ ఇంజనీరింగ్ పరిజ్ఞానం ఈ సిస్టమ్ యొక్క నాణ్యతను మరియు నమ్మకాన్ని పెంపొందించడానికి మదతు చేస్తోందని. ఈ అవార్డులు జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ , మాజీ మంత్రి చిన్నా రెడ్డి గారు, డాక్టర్ వంశీ కృష్ణ (ఎమ్మెల్యే), రాజేష్ రెడ్డి (ఎమ్మెల్యే), మరియు ఎస్పీ రఘునాథ్ గార్లచే అందజేయబడ్డాయని. ఈ నాయకులు రాజు యొక్క ప్రతిభను మరియు కృషిని ప్రశంసించారు. రాజు తన స్వీకరణ ప్రసంగంలో, తనకు మద్దతుగా నిలిచిన నుకమ్ జాన్‌కు మరియు ఇతర సహాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అతని ఆవిష్కరణలు రోడ్డుప్రమాద భద్రతను మెరుగుపరచడంలో, మహిళల భద్రతను అందించడంలో, ట్రాక్టర్ భద్రతను పెంపొందించడంలో, మరియు మెరుగైన భవిష్యత్తు కోసం స్థిరమైన రవాణా పరిష్కారాలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించనున్నాయని తెలిపారు.

జిల్లా మత్స్య సహకార సంఘం కార్యవర్గ సమావేశం

-ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్ ,

-జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఫిషరీస్ ఆఫీస్ లో జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చేప పిల్లల పంపిణి త్వరగా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే త్వరలో సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణహించినట్లు అధ్యక్షులు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా మాత్స్య శాఖ డైరెక్టర్స్ , రామకృష్ణ, ఆనంద్, పెద్ద విజయ్ కుమార్,నరోజా ,ఎదురింటి శ్రీనివాసులు,ఉషనప్ప పాల్గొన్నారు.

పిడుగు పాటుకు రైతు మృతి

తెలంగాణ కెరటం ఆగస్టు 16 కేరమేరి : ఆసిఫాబాద్ జిల్లాలోని కేరమేరి మండలంలో పిడుగుపాటుకు వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన మండల కేంద్రానికి కూత వేటు దూరంలోని పంట పొలాల్లో చోటుచేసుకుంది. కేరమెరి ఎస్ఐ గుంపుల విజయ్ తెలిపిన వివరాల ప్రకారం చౌదరి రమేష్ (30) గత కొంత కాలంగా మండల కేంద్రానికి చెందిన షేక్ హుస్సేన్ వద్ద పాలేరుగా పని చేస్తున్నాడు. ప్రతి రోజులాగే ఉదయాన్నే చింతకర్ర గ్రామానికి వెళ్లే మార్గంలోని హుస్సేన్ కు చెందిన పంట చేనులో వ్యవ సాయ పనులకు వెళ్ళాడు. పొలం పనులు చేస్తున్న సమయంలో మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పనుల్లో నిమగ్నమైన రమేష్ పిడుగుపాటుకు గురై అక్కడి కక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య సుమిత్ర పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-16,వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,16 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుట్ల మున్సిపల్ 16,వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి కోరారు. శుక్రవారం వార్డులో పలు ఖాళీ స్థలాలలో పెరిగిన మొక్కలను, చెట్లను మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు రావని తెలిపారు. నీరు నిలువ లేకుండా చూడాలని, ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్ పేట విష్ణువర్ధన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అధికారులంతా అప్రమత్తంగా ఉండండి

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి అకాల వర్షం కారణంగా పురపాలక సంఘం లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ లు మరియు జవాన్ లు తప్పనిసరిగా తమ తమ పరిధిలోని వార్డులలో పర్యటిస్తూ పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని పట్టణంలో ఎక్కడైనా నీరు నిలిచినట్లైతే వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల వద్ద ఉన్న ఫుట్ పాత్ కింద ఉండే చూట్ డ్రైన్ లను సైతం మట్టి,చెత్త ఉంటే తొలగించాలని తద్వారా రోడ్డు పైన నీరు చూట్ డ్రైన్ ద్వారా వెళ్ళిపోతాయన్నారు. ఎక్కడైనా యు జి డి సమస్యలు వచ్చినా వెంటనే యు జి డి కి సంబంధించిన సిబ్బంది సైతం తక్షణమే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సిద్దిపేట పట్టణంలోని శిథిలావస్థకు చేరిన గృహాలలో ఎవరు కూడా నివాసం ఉండకూడదని శిథిలావస్థకు చేరిన గృహాలు కూలి ఏదైనా ప్రమాదం జరగవచ్చని కావున వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్ళలన్నారు. ఈదురు గాలుల కారణంగా ఎక్కడైనా చెట్ల కొమ్మలు విరిగిపడినట్లైతే వాటిని సైతం వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.

పాతి పెట్టిన శవానికి పోస్టుమార్టం

తెలంగాణ కెరటం ఆగస్టు 16 కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం బురదగుడ గ్రామానికి చెందిన కొట్రంగి సాంబయ్య (36) అలియాస్ కొట్రంగి శ్యామ్ రావు ఈ నెల 3వ తేదీన అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటనను ప్రమాదవశాత్తు మరణంగా కేసును తప్పుదారి పట్టించినా గ్రామస్థులు ఈ నేపథ్యంలో ఈ ఘటనపై అదే గ్రామానికి చెందిన పలువురు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినారు. తక్షణమే స్పందించిన ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం పూడ్చి పెట్టినా మృత్యుని శవానికి బయటికి తీసి పోస్టుమార్టం చేసిన డాక్టర్ పొరన్సిక్ సిబ్బంది.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 16 : మాజీ మంత్రి కేటీఆర్ మహిళల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మహిళా కాంగ్రెస్ విభాగం మండల అధ్యక్షురాలు కనగండ్ల జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ మహిళల పైన చేసిన అనుచిత వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని, మహిళా సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయాణంతో ప్రజలలో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక, మతిస్థిమితం కోల్పోయి, తెలంగాణ మహిళ సమాజ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడారని, ఇప్పటికైనా కేటీఆర్ తన ఆలోచనా విధానాన్ని మార్చుకొని మహిళా సమాజానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల శ్రీనివాస్, పులి సంతోష్ గౌడ్, రావుల నర్సయ్య, బండిపెల్లి రాజు, రొడ్డ మల్లేశం, మహంకాళి ప్రవీణ్, జెల్ల ప్రభాకర్, శానగొండ శ్రవణ్ కుమార్, మానాల రవి, పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, భైర సంతోష్, జేరిపోతుల మధు, బొనగం రమేష్, శానగొండ శరత్, చిలివేరి శ్రీనివాస్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, పర్శ సంతోష్, రాజేందర్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ పై హర్షం

-సీఎం మంత్రులకు క్షీరాభిషేకం

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 16 రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావులు ఉన్న ఫ్లెక్సీ కి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. మొదట చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని మండలాధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ పేరున అర్చన చేయించారు. అనంతరం సుందరగిరి బస్ స్టాప్ నుండి బొమ్మనపల్లి ఎక్స్ రోడ్ వరకు రైతులతో కలిసి డిజె సౌండ్ మధ్య ర్యాలీ తీశారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని వరంగల్ రైతు డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసి చూపించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వం కనుకనే ఏకకాలంలో రుణమాఫీ చేసిందన్నారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి వల్ల హుస్నాబాద్ నియోజకవర్గానికి సాగునీటి కష్టాలు తీరబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి ఎన్ఎల్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ, సీనియర్ నాయకులు వంగర మల్లేశం, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు ఓరుగట్టి భారతిదేవి, మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న,నాయకులు పూదరి వేణు, శ్రీమూర్తి రమేష్, ఎనగందుల లక్ష్మణ్, కానవేణి శివకుమార్, ఠాగూర్ నరేందర్ సింగ్, రెడ్డి యాదగిరి,బోయిని నరేష్,అందే పరశురాం, బోయిని వేణుగోపాల్, మెట్టుపల్లి ఆదర్శ్, పూల లచ్చిరెడ్డి, గొట్టే రఘుబాబు, జిల్లాల రమేష్, సంతోష్, వడియాల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద నిరుపేద వడువుకు పూస్తే మెట్టెలు అందజేత.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం లింగసానిపల్లి తండాలో శుక్రవారం జరిగిన వివాహ కార్యక్రమంలో పెళ్లి కూతురు తండ్రి పుల్లయ్య- తల్లి బుజ్జి కుమార్తె వసంత వధువుకు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు. కాంగ్రెస్ నాయకుడు శంకర్ నాయక్ తో అమరేందర్ రెడ్డి, తదితరులు వధువుకు పుస్తె మెట్టెలు అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో తండా పెద్దలు, వధువు తరుపున వారు పాల్గొన్నారు.

మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణంపై బిఆర్ఎస్ నాయకుల అక్కసు...

-మహిళలను కించపరిచేలా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని వెంటనే క్షమాపణ చెప్పాలి...

-సంస్కారం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్ పై మహిళా కమిషన్ చర్యలు తీసుకోవాలి..

-హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్ణకంటి మంజులరెడ్డి...

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు 16 బిఆర్ఎస్ నాయకులకు ఇంకా అహంకారం తగ్గలేదని,మహిళలని గౌరవం లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో మంజుల రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంపై అక్కస్సుతో బిఆర్ఎస్ నాయకులే కావాలని సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలను సృష్టించి వైరల్ చేస్తున్నారని ఆరోపించారు. ముందు నుంచి కేటీఆర్ మహిళల ఉచిత ప్రయాణంపై వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ కు నేర్పిన సంస్కారం ఇదేనా అని ప్రశ్నించారు. అవసరమైతే బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్ లు,రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోవచ్చు అని కేటీఆర్ సంస్కారహీనుడిగా మాట్లాడుతున్నారని అన్నారు. మహిళలపై గౌరవం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్ కు మహిళలమంతా కలిసి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా చిన్న చూపు చూశారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో ఓర్వలేక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సంస్కారం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్ పై మహిళా కమిషన్ వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అధికారం పోవడంతో కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని అది తగ్గించుకోవాలని లేనిపక్షంలో ఎక్కడ తిరగనివ్వబోమని మంజూల రెడ్డి హెచ్చరించారు.

కేటీఆర్ మహిళా సమాజానికి క్షమాపణలు చెప్పాలి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 16):తెలంగాణ రాష్ట్ర మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్ల నరసయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్టిసి బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్ లు, రికార్డింగ్ డాన్స్ లు చేసుకోవచ్చు అని కేటీఆర్ అత్యంత అసహ్యగామాట్లాడారని. మీ తండ్రి గారు మీకు నేర్పిన గౌరవం, సంస్కారం ఇదేనా కేటీఆర్ అని ప్రశ్నించారు? మీ ఆడపడుచులు అంతా బ్రేక్ డాన్స్ లు చేస్తున్నారా? ఆడవాళ్ళంటే మీకు గౌరవం లేదు.మహిళల పట్ల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. భేషరతుగా కేటీఆర్ తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, అచ్చంపేట టౌన్ అధ్యక్షులు రఘురాం, ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, ఐ ఎన్ టి యు సి అచ్చంపేట పట్టణ అధ్యక్షులు ఎండి, గౌస్ పాషా, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, ఎస్ సి సెల్ అధ్యక్షులుముత్యాలు,కపిలవాయి శేఖర్, రాములు, అశోక్, బాలయ్య,కౌన్సిలర్ల వెంకటేష్, శ్రీను,రాఘవులు ,బాబా,చందు పరమేష్, రవీందర్, చోట, మెహ్రోజ్, తది తరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

-పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

-చెరువులు, వాగులు, కుంటల్లో చేపల వేటకు వెళ్ళరాదు

-పట్టణంలో నిండిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి

-మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16: మెదక్ నియోజక వర్గంలో శుక్రవారం సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సూచించారు. శుక్రవారం మెదక్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పర్యటించిన ఎమ్మెల్యే అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మెదక్ పట్టణంతో పాటు నియోజక వర్గంలో సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణంలో నిలిచిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అంతే కాకుండా పదేండ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి... కనీసం డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చిన పాపాన పోలేదని ఆయన ధ్వజమెత్తారు. అలాగే పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీటిని వెంట వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచనలు జారీ చేశారు.

రెవిన్యూ పాలన అత్యంత పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా పధాన ప్రతినిధి ఆగస్టు 16:శుక్రవారం తూప్రాన్ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగాకార్యాలయంలో ఫైల్స్ నిర్వహణ, ల్యాండ్ రెవెన్యూ ,ల్యాండ్ మేనేజ్మెంట్, ఆర్ ఆర్ ఆర్ రెవిన్యూ కలెక్షన్, ప్రజలకు కావాల్సిన కనీస అవసరాల గురించి, సిబ్బంది పనితీరు సంబంధిత విషయాలను ఆర్డీవోను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయ పనితీరు ప్రజలకు ఆదర్శంగా ఉండాలని వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలకు వారి సమస్యలను ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ జై చంద్రారెడ్డి సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల కాలంలో ఏడుపాయలు జరిగిన దొంగతనం పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలన.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 16 మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఇటీవల కాలంలో ఏడుపాయల్లో జరిగిన దొంగతనం పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించి అక్కడి ఆలయ కమిటీ సిబ్బందితో మాట్లాడినారు అలాగే సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించినారు.ఆలయ ఏవో గారితో ఫోన్లో మాట్లాడి త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేసి ఏడుపాయల రక్షణ, దొంగతనాల నివారణపై వచ్చే మంగళవారం చర్చించి ఆలయ పరిసర ప్రాంతాల పరిరక్షణకు దొంగతనాల నివారణల పై పకడ్బందీ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి..ప్రసన్న కుమార్,మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి కొల్చారం ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ గారు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం యం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 16:కామారెడ్డి జిల్లా రామరెడ్డి మండలంలో అన్నారం గ్రామం రైతువేదిక లో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి శాసనసభ సభ్యులు చేతులమీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం యం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.రామారెడ్డి మండలంలో పలు గ్రామాలు మధికుంట, రెడ్డిపేట్, రెడ్డిపేట తండా, అన్నారం,చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. వివిధ , గ్రామాల నుంచి వచ్చిన, కార్యకర్తలు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని, విజయవంతం చేయడం జరిగింది.

వర్షానికి కూలిన పెంకుటిల్లు నాగన్ పల్లి

తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి(ఆగస్ట్ 16)సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం భారీ వర్షానికి కూలిన పెంకుటిల్లు కంగ్టి మండలంలోని నాగన్ పల్లి గ్రామానికి చెందిన కమలమ్మ అనే మహిళ ఇల్లు శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ అధికారులే గుర్తించి తనకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధిత కుటుంబం కోరుతుంది

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి ఆగస్టు 16 పిట్లం మండల కేంద్రంలోని కమ్యూనిటీ సెంటర్లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కాశిరెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ సమద్ 15 మందిని పరీక్షించగా ఐ ఓ ఎల్ ముగ్గురికి ఆపరేషన్ కొరకు బోధన్ కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి బాలు, జో న్ చైర్మన్ ఎస్ వి కిషన్, సభ్యులు పాల్గొన్నారు.

అటవి ప్రాంతాల్లో మొక్కలను నాటిన రోటరీ క్లబ్ నేచర్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 16): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట రేంజ్ యందు బొమ్మనుపల్లి ఆర్ ఎఫ్ లో శుక్రవారం ఎన్రోచు మెంట్ ల్యాండ్ 5 ఎకరాల యందు 3000 అటవీ మొక్కలు మరియు పండ్ల కు సంబంధించిన మొక్క లను ప్లాంటేషన్ చేశారు.ఈ కార్యక్రమం అటవీ శాఖ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో నేచర్ ఫ్రెండ్స్ సొసైటీ వాళ్లు ప్లాంటేషన్ చేయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుశాంత్ ఐఎఫ్ఎస్, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలక్ట్ రాంప్రాద్ , ప్రసిడెంట్ బలకొట్టి రెడ్డి మరియు నెంబర్స్ , అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి సామూహిక వ్రతం

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,16 : కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి దేవాలయంలో వరలక్ష్మి శుక్రవారం పురస్కరించుకొని పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ముందుగా గణపతి పూజ చేసి అమ్మ వారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్, నీలి సంతోష్, బుడికె శ్రీకాంత్, కంఠాల భాస్కర్, పడిగల శ్రీనివాస్, అన్నదాతలుగా వ్యవహరించిన నీలి శ్రీధర్, శ్రీదేవి, మహిళ అధ్యక్షురాల శైలజ, భక్తులు పాల్గొన్నారు.

26 కేజీల బంగారంతో బ్యాంక్ మేనేజర్ పరార్!

కేరళలో ఓ బ్యాంకు మేనేజర్ ఖాతాదారులు తనఖా పెట్టిన 26 కేజీల బంగారంతో ఉడాయించాడు. తమిళనాడుకు చెందిన మధు జయకుమార్.. కోలికోడ్ జిల్లా ఇడోడిలోని ఓ ప్రభుత్వరంగ సంస్థ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేశాడు. ఇటీవల అతడు కొచ్చికి బదిలీ అయ్యాడు. ఈ క్రమంలో నిర్వహించిన సాధారణ ఆడిట్‌లో భారీ స్థాయిలో దాదాపు 26 కేజీల బంగారం మాయమైనట్లు వెల్లడైంది. కేసు నమోదు చేసుకొని అతడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పంట రుణమాఫీ పై బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం.

-రైతులకు మంచి జరగాలి రుణమాఫీ రైతు చేతికి అందాలి.

-జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 16):పంట రుణమాఫీ పథకం 2024 పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకర్లతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పంట రుణమాఫీ పథకం అర్హులైన రైతులందరికీ అందే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్, జిల్లా బ్యాంకు అధికారులను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతులకు లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం డబ్బులు సంబంధిత రైతుల చేతికి అందాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మేరకు బ్యాంకర్లు చొరవ చూపుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా తోడ్పాటును అందించాలని సూచించారు.పంట రుణమాఫీ పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్ అధికారులు తమ కు ఎదురవుతున్న సమస్యలు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్ కావడం ,టెక్నికల్ ఇష్యూస్,అడ్రస్ లో మార్పు,డి బి టి ఫెయిల్యూర్,అకౌంట్ నెంబర్స్ తప్పుగా ఉండడం లాంటి కారణాల వల్ల సమస్యలుఎదురవుతున్నాయని కలెక్టర్ కు తెలిపారు.రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని ఈ ప్రక్రియను సాఫీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు వచ్చేలా చూడాలని హితవు పలికారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలని, రుణమాఫీ నిధుల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో స్నేహపూర్వకంగా, సంయమనంతో వ్యవహరించాలని అన్నారు.వారంలోగా తిరిగి బ్యాంకర్లతో జిల్లా మంత్రి సమీక్షా సమావేశం నిర్వహిస్తారని, తదుపరి సమావేశానికి ఎంత మంది రైతులకు లోన్ రెన్యువల్ చేశారో పూర్తి వివరాలతో బ్యాంక్ అధికారులు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, ఎల్ డి ఎం శ్రీనివాస్ జిల్లాలోని బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవడమే గాక వారు చూపించిన మార్గాల్లో నడవాలి

జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 16 ప్రతి సంవత్సరం మహనీయుల జయంతి వేడుకలను జరుపుకొని వారు చూపించిన మార్గాల్లో నడవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. శుక్రవారం నాడు మద్నూర్ మండల కేంద్రంలో సాహిత్య రత్న లోకసహిర్ అన్నా బావ్ సాటే 104వ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యువత చెడు అలవాట్లను మానేసి సన్మార్గంలో నడవాలని ఆయన అన్నారు. జూకల్ నియోజక వర్గంలో దళితులు ఇంకా సొంత ఇల్లు లేక ఉపాధి అవకాశాలు లేక అత్యంత పేదరికంతో దయనీయ స్థితిలో బతుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. సమాజంలో హార్థిక అసమానతలు తొలగిపోయి అందరూ గౌరవంగా జీవించాలంటే అది కేవలం విద్య వల్లే సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. అందుకే అందరూ తమ పిల్లలను బాగా చదివించాలని ఆయన కోరారు.

తుంగభద్ర డ్యామ్‌లో తాత్కాలిక గేటు ఏర్పాటుకు తొలగిన అడ్డంకి

కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సాయంత్రం వరకు కష్టపడిన అధికారులు.. గేటు ఏర్పాటుకు అడ్డుగా ఉన్న కౌంటర్ లాక్, స్క్రై వాక్ లను భారీ క్రేన్ల సాయంతో తొలగించారు. వీటిని తొలగించటం ద్వారా గేటు ఏర్పాటు చేయటానికి వీలుంటుంది. ఇప్పటికే గేటులోని మూడు పలకలు డ్యాం వద్దకు చేరుకున్నాయి. మరో రెండు ఎలిమెంట్లు రావాల్సి ఉంది. గేటు ఏర్పాటు చేసే ప్రక్రియ శనివారం ఉదయం మొదలు కానుంది.

కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం..

కాంగ్రెస్, బీజేపీల మధ్య విమర్శల్లో.. ఆ రెండు పార్టీలకు బీఆర్ఎస్ ప్రధాన అస్త్రంగా కనిపిస్తోంది. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శలు చేస్తుండగా.. కాంగ్రెస్‌లోనే బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ బీజేపీ నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుంచే బీఆర్ఎస్.. బీజేపీలో విలీనం అవుతుందని మొదట కాంగ్రెస్ నేతలు ఆరోపించగా.. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అంటూ రెండు పార్టీల నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని బీజేపీ సీనియర్ నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్‌కు ఏఐసీసీకి పంపిస్తారని.. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా కేటీఆర్‌ను నియమిస్తారని.. ఇక కల్వకుంట్ల కవితకు రాజ్యసభ సీటు ఖాయం చేస్తారని బండి సంజయ్ తెలిపారు. తాజాగా మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ కాంగ్రె పార్టీ, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. పొత్తు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్‌లది అని పేర్కొన్నారు. ఇక ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్ట్ అయి ఢిల్లీలోని తీహార్ జైలులో కస్టడీలో ఉన్న కల్వకుంట్ల కవిత బెయిల్‌కు.. బీజేపీకి ఏం సంబంధం ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు.బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తే కవితకు బెయిల్ వస్తుందనడం మూర?త్వమని బండి సంజయ్ మండిపడ్డారు. కవిత బెయిల్ విషయంలో బీజేపీపై కాంగ్రెస్ పార్టీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎందుకు అరెస్ట్ చేయట్లేదని ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రశ్నించారు. మరోవైపు.. బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తారు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ ప్రచారంలో నిజం లేదని.. అవన్నీ ఊహాజనితమని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారంలో భాగమని మండిపడ్డారు. బీజేపీలో అలాంటి చర్చనే ప్రస్తావనకు రాలేదని.. అది జరగదని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు. ఇక తెలంగాణలో రైతులకు రుణమాఫీ పూర్తిగా జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటన మొత్తం బోగస్ అని తెలిపారు. రాష్ట్రంలో రుణమాఫీ రూ. 72 వేల కోట్లు ఉండగా.. విధివిధానాల పేరుతో దాన్ని రూ.34 వేల కోట్లకు కుదించారని ఆరోపించారు. హైడ్రా పేరుతో జరుగుతోన్న హైడ్రామాను ఆపాలని.. అక్రమ కట్టడాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. చిత్తశుద్ధి ఉంటే నిర్మాణాలు జరగకుండా చూడాలని హితవు పలికారు.



త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తా..

మొదటి పేజీ తరువాయి భాగం

యాంగ్ లియూ నేతృత్వంలోని ఫాక్స్ కాన్ ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన అధికారిక నివాసంలో శుక్రవారం ఉదయం సమావేశమైంది. హైదరాబాద్ నగరానికి ఉన్న చరిత్ర.. పారిశ్రామిక సంస్థల విస్తరణకు ఉన్న అనుకూలత, అద్భుతమైన వాతావరణ పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ బృందానికి వివరించారు. 430 ఏళ్ల కింద పునాది రాయి పడిన హైదరాబాద్ కాలక్రమంలో మూడు నగరాలుగా అభివృద్ధి చెందిన తీరును ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక అభివృద్ధిలో వైరుధ్యాలు లేకపోవడంతోనే హైదరాబాద్ వేగంగా పురోగతి చెందుతోందన్నారు.. ఆ అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టించేందుకే తాము ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగినట్లు ఫ్యూచర్ సిటీ పేరుతో నాలుగో నగరానికి (ఫోర్త్ సిటీ) రూపకల్పన చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఫోర్త్ సిటీలో విద్యా, వైద్యం, క్రీడా, ఎలక్ట్రానిక్స్-ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇలా బహుముఖంగా అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ప్రస్తుత ప్రపంచానికి అవసరమైన స్కిల్స్‌ను యువతకు అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నామన్నారు. నవ తరం పరిశ్రమల అవసరాలు, వాటికి అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్తులో ఆయా పరిశ్రమల అవసరాలు తీర్చే మానవ వనరులను అందించేందుకు అవసరమైన సిలబస్ రూపకల్పనలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహేంద్రను

ఛైర్మన్‌గా, మరో పారిశ్రామిక వేత్త శ్రీనివాస రాజును వైస్ ఛైర్మన్‌గా నియమించామని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్), రీజినల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్)తో పాటు హైదరాబాద్‌కు ఉన్న అన్ని అనుకూలతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి వివరించారు.

ఫోర్త్ సిటీలో ఫాక్స్ కాన్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వడంతో పాటు అవసరమైన మద్దతు అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూకి హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ బృందం అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించి దిగ్గజ పారిశ్రామిక సంస్థలతో జరిపిన చర్చలు, చేసుకున్న ఒప్పందాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఛైర్మన్ యాంగ్ లియూకి వివరించారు.

ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి దార్శనికత, పారిశ్రామిక అనుకూల విధానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. ఫోర్త్ సిటీతో పాటు పారిశ్రామిక అనుకూల విధానాల్లో మీ విజన్ అద్భుతంగా ఉందంటూ యాంగ్ లియూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. తాను సాధ్యమైనంత త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తానని తెలిపారు. అంతకుముందే తమ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్ సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ వస్తుందని ఆయన చెప్పారు. భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్) జయేష్ రంజన్, ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఎక్సటర్నల్ ఎంగేజ్‌మెంట్), ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ డాక్టర్ ఎస్కే శర్మ, ఫాక్స్ కాన్ నుంచి సంస్థ ఎస్బీజీ ప్రెసిడెంట్ బాబ్ చెన్ , సీబీజీ జీఎం జొ వూ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్ (%ఎఫ్ష్ట్రఎ ఖుఅస్త్ర%), సీఎస్‌బీజీ డిప్యూటీ జీఎం సూ, షో కూ సీ-గ్రూప్ మేనేజర్ సైమన్ సంగ్ , సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ (%ఎ ూవవ%) తదితరులు పాల్గొన్నారు.

70వ జాతీయ చలన చిత్ర పురస్కారాలు

ఉత్తమ నటుడు - రిషభ్ శెట్టి (కాంతార)
ఉత్తమ నటి - నిత్య మీనన్ (తిర చిత్రాంబలం), మానసి పరేఖ్ (కఛ్ ఎక్స్ ప్రెస్)
ఉత్తమ సహాయ నటుడు - పవన్ రాజ్ మల్హోత్రా (ఒరియా)
ఉత్తమ నటి సహాయ నటి - నీనా గుప్తా (ఉంచాయి)
ఉత్తమ దర్శకుడు - సూరజ్ బర్జాత్యా (ఉంచాయి)
బెస్ట్ పాపులర్ ఫిల్మ్ - కాంతార (కన్నడ)
బెస్ట్ సినిమాటోగ్రఫీ - రవివర్మన్ (పొన్నియన్ సెల్వన్ -1)
బెస్ట్ మ్యూజీషియన్ - శివ, ప్రీతమ్ (బ్రహ్మాస్త్ర)
బెస్ట్ రీ రికార్డింగ్ - ఏఆర్ రెహమాన్ (పొన్నియన్ సెల్వన్ 1)
బెస్ట్ కొరియోగ్రాఫర్స్ - జానీ మాస్టర్, సతీష్ కృష్ణన్ (తిరుచిత్రాంబలం)
బెస్ట్ యాక్షన్ డైరెక్టర్ - అన్బరివు (కేజీఎఫ్)
ఉత్తమ ప్రాంతీయ చిత్రం తెలుగు - కార్తికేయ 2
ఉత్తమ ప్రాంతీయ చిత్రం తమిళ్ - పొన్నియన్ సెల్వన్ - 1
ఉత్తమ ప్రాంతీయ చిత్రం కన్నడ - కేజీఎఫ్ 2
ఉత్తమ ప్రాంతీయ చిత్రం మళయాలం - సౌదీ వెళ్లక్క
ఉత్తమ ప్రాంతీయ చిత్రం ఒరియా - ధమన్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం మరాఠీ - వాల్వీ
ఉత్తమ ప్రాంతీయ చిత్రం హిందీ - గుల్ మొహర్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం బెంగాలీ - కబేరీ అంతర్దాన్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం పంజాబీ - బాగీ డీ దీ

అంగన్వాడి కేంద్రాలకు సరైన వస్తువులు సప్లై చేయండి లేకపోతే తప్పిస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం

తప్పిస్తామని సీతక్క ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాలు, కోడి గుడ్లు నాణ్యత పెంపు కోసం సప్లై కాంట్రాక్టర్లతో మంత్రి సీతక్క, శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ కాంతి వెస్లీ తో కలిసి శుక్రవారం నాడు సచివాలయంలో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీతక్క అంగన్వాడి కేంద్రాలకు పేద పిల్లలు వస్తారని వారికి పోషకాహారం అందించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. అందుకే అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన వస్తువులు సరఫరా చేయాలని తేల్చి చెప్పారు. నాణ్యమైన గుడ్లు సరఫరా చేయటం లేదని వార్తలు రావడంపై సప్లయర్ల వివరణ కోరారు. అంగన్వాడి సెంటర్లకు సంబంధించి విమర్శలు భరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా లేదని అందుకే సప్లయర్లంతా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ గుడ్లు ఆహార వస్తువులను సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నాణ్యమైన వస్తువులు సరఫరా చేయకపోతే ఒప్పందాలను రద్దు చేసుకొని కాంట్రాక్ట్ నుంచి తప్పిస్తామని మంత్రి హెచ్చరించారు. టిఆర్ఎస్ హయాంలో కాంట్రాక్ట్ కుదుర్చు కున్న సప్లయర్లే ఇప్పటికీ కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారనీ, తాము సప్లయర్లను మార్చలేదనీ, అందుకేసప్లయర్లు మరింత శ్రద్ధతో మంచి గుడ్లను సరఫరా చేయాలనీ సూచించారు. మీ తీరు సరిగా లేకపోవడం వల్ల ప్రభుత్వం బదనం కావాల్సి వస్తుందని, తీరు మార్చకపోతే పక్కన పెట్టాల్సిన అవసరం వస్తుందని మంత్రి హెచ్చరించారు. నాసిరకం గుడ్లు సరఫరా చేస్తున్నారన్న వార్తలు ఎందుకు వస్తున్నాయని మంత్రి సప్లయర్లను ప్రశ్నించారు. అయితే ఏ ఒక్క అంగన్వాడీ కేంద్రంలో కోడిగుడ్ల విషయంలో సమస్యలు ఉత్పన్నం కావట్లేదని, కేవలం టేక్ హోమ్ రేషన్ లో భాగంగా ఇంటికి తీసుకు వెళుతున్న గుడ్లవల్లనే సమస్యలు తలెత్తుతున్నాయని సప్లయర్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లను ఇంటికి తీసుకెళ్ళిన తర్వాత సకాలంలో వాడకుండా చాలా రోజుల తర్వాత వినియోగించడం వల్ల గుడ్లు మురిగిపోతున్నాయని సప్లయర్లు తెలిపారు. ఈ సమస్య ఉత్పన్నం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని, సప్లయర్లను మంత్రి ఆదేశించారు. సకాలంలో గుడ్లను వినియోగించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. గాలి వెలుతురు సోకేలా అంగన్వాడి సెంటర్లలో గుడ్లను స్టాక్ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. టేక్ హోమ్ రేషన్ కారణంగా ఎదురవుతున్న సమస్యలను అధిగమించేలా ఆ పథకంలో సంస్కరణలు తీసుకురావాలని మంత్రి చెప్పారు. అంగన్వాడీ టీచర్లు సిబ్బంది మరింత క్రియాశీలకంగా పనిచేయాలని, నాణ్యత లేని వస్తువులను రిజెక్ట్ చేయాలనీ, లేకపోతే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అయితే పెరిగిన రేట్ల కనుగుణంగా కోడిగుడ్ల రేట్లను పెంచాలని, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్నట్లుగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి అంగన్వాడీ సప్లయర్లకు త్వరగా బిల్లు చెల్లించాలని సప్లయర్లు కోరగా... ధరలు పెంచేందుకు మంత్రి సీతక్క ససేమిరా అన్నారు. ఒప్పంద పత్రాల్లో కుదుర్చుకున్న నిబంధనలను కాదని ధరలు పెంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో అంగన్వాడీల బిల్లుల చెల్లింపు కోసం గ్రీన్ ఛానల్ ఉండేదని.. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విధానాన్ని రద్దు చేశారని.. గత పది ఏళ్లలో పూర్తిగా ఈ వ్యవస్థ గాడి తప్పిందన్నారు. గాడి తప్పిన వ్యవస్థను సరైన మార్గంలో నడిపించి అంగన్వాడి కేంద్రాల్లో మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి సీతక్క తేల్చి చెప్పారు. అయితే క్షేత్రస్థాయిలో కొంతమంది తమను ఇబ్బందుల గురిచేస్తున్నారని, వారు చెప్పినట్టు నడుచుకోకపోతే తమపై తప్పుడు వార్తలు రాస్తున్నారని కాంట్రాక్టర్లు వాపోయారు. నిజంగా అవి తప్పు లేనప్పుడు తప్పుడు వార్తలు రాస్తే చర్యలకు ప్రభుత్వం వెనకాడదని మంత్రి స్పష్టం చేశారు.

ఘనంగా నాగేష్ షేట్కార్ జన్మదిన వేడుకలు

నాగేష్ షేట్కార్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సాయిబాబా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మాజీ జిల్లా ప్రణాళిక అధ్యక్షుడు నాగేష్ షేట్కార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మెదక్ జిల్లా రేగోడు మండలంలోని మర్పల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గున్న సంగమేశ్వర్ గుప్తా, గోడ్ల అశోక్, బేగరి మాణిక్యం,బండి రవి, బేగరి రవి , మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు, వెంకటాపూర్ శంకరప్ప, హన్మంత్ పాటేల్ , సంజీవ్ దోరి తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

మోటకొండూరు లో ఘనంగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : ఆగస్టు వుదయం ప్రతినిధి : మోటకొండూరు మండల కేంద్రంలో మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, కొప్పుల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ బొబ్బిలి యాదిరెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ ఎండి బురాన్, మాజీ ఉపసర్పంచ్ బోట్ల నరసింహ, బిఆర్ఎస్ మండల నాయకులు వెంకటా చారి, సిరబోయిన నర్సింగ్ యాదవ్, చందేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, దుర్సుగానిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు దయాకర్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీనివాస్, జీవికపల్లి వెంకటేష్ ,

బోట్ల పాండు, కాదూరి ఎరేందర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దడిగ మధు, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు బొట్ల ప్రశాంత్, మండల నాయకులు బాల్ద లింగం, భూమండ్ల బీరయ్య, బొలగాని లక్ష్మి నారాయణ, నక్కీర్త ఉప్పలయ్య, కొంపెల్లి నరసింహ, పల్లపు మధు, బందెల శివ, వంగపల్లి నరేష్,వంగపల్లి సురేష్, కొండమడగు వీరనర్సయ్య, బొట్ల నవీన్, బోగారం వీరేందర్, నాంపల్లి భాను మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక పోలీసింగ్ కు ప్రాధాన్యతనివ్వండి

ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్ కు వెళ్తే ప్రశాంతమైన వాతావరణం కనిపించాలి
ప్రజల భద్రత తో పాటు మన భద్రత కూడా చాలా ముఖ్యం
జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మల్టిజోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్

తిన్ పోలిసు స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ గారు సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ముందుగా సమావేశానికి విచ్చేసిన ఐజిపీ గారికి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్ లొ సాయుధ బలగలా గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లొ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును మరియు నిషేధిత మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను జిల్లా శాంతిభద్రతల యొక్క స్థితిగతులను ఎస్పీని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ,వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన చట్టలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పెండింగ్ కేసులను త్వరతగతిలొ పూర్తి చేయాలి, కన్విక్షన్ రేట్ ను పెంచాలని అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసులు పనిచేయాలని అన్నారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,5ఎస్ అమల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులను,ఫైళ్లను ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని తెలియజేసారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్,మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేసిన తాండా వాసులు

తమ తాండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినందుకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డిని నాగిల్ గిద్ద మండలంలోని ఉమ్లా నాయక్ తండా వాసులు శుక్రవారం శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ పటేల్, శంకర్ ముదిరాజ్, సచిన్ పటేల్, జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, మిట్టు నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, తులసీరామ్, మోహన్, మారుతి, రమేష్ జాదవ్, తదితరులు ఉన్నారు.

బెంగళూరులో ఉద్యోగం నుంచి తొలగించారని కంపెనీ సీఈవో పాస్‌పోర్ట్‌ను దొంగిలించిన వ్యక్తి

తన కంపెనీలో ఉద్యోగం నుంచి లేఆఫ్ కు గురైన ఉద్యోగి అమెరికా వీసా ఉన్న తన పాస్‌పోర్ట్‌ను దొంగిలించాడని బెంగళూరుకు చెందిన సదరు స్టార్టప్ సార్థి ఏఐ సీఈవో విశ్వనాథ్ ఝా అన్నారు. దీంతో స్టార్టప్ నిధులు సేకరించేందుకు విదేశాలకు వెళ్లే అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. "నేను ఇప్పుడు కొత్త పాస్‌పోర్ట్ తీసుకున్నాను. కానీ నాకు ఇంకా అమెరికా వీసా రాలేదు" అని విశ్వనాథ్ తెలిపారు.



ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్..

హైదరాబాద్: ప్రొఫెసర్ కోదండరామ్, అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీ లుగా ప్రమాణం చేశారు.. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. గవర్నర్ కోటాలో వారు ఎమ్మెల్సీలుగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్

మంచిర్యాల : ఈనెల 18న ఉదయం 11 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net